RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 58 పేజీలు: 08 బుధవారం 13 ఆగస్టు 2025

## అన్నదమ్ములం

# ఇద్దరం సమర్థులమే

ప్రజా గొంతుక డెస్క్ నాకు మంత్రి పదవి ఇవ్వకుండా ఎవరడ్డుకుంటున్నారు. నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని. పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య, ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే. మా ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి?. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్నా. భువనగిరి పార్లమెంటు నుంచి ఎంపీగా పని చేశాను, నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు.



# తిరుమలకువచ్చే వాహనాలకు బిగ్ అలర్ట్

ప్రజా గొంతుక డెస్క్ తిరుమలకు వెళ్లే ప్రతి వాహనానికీ ఫాస్టాగ్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నిబంధన ఈనెల 15 ఆగస్టు నుంచి అమల్లోకి రానుంది.భక్తుల సౌకర్యం, పారదర్శక సేవలు, రహదారి భద్రత, అలాగే తిరుమలలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని. ఇప్పటి వరకు వాహనాల ఎంట్రీ సమయంలో మాన్యువల్ చెక్‌పోస్టులు, నగదు లావాదేవీలు, రసీదులు వంటి ప్రక్రియలు సమయాన్ని తీసుకుంటున్నాయి.






# ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు తీపికబురు చెప్పింది. ఆర్టీసీ బస్సుల్లో ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. ఇకపై ట్రాన్స్‌జెండర్లు తమ గుర్తింపు కార్డులతో(ఆధార్, ఓటర్, రేషన్ కార్డులు) చూపించి ఫ్రీగా ప్రయాణించవచ్చు అని తెలిపింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో ట్రాన్స్ జెండర్లు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని తెలిపింది.

# గుడిలో పూజలు చేస్తే తప్పేంటి?..

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడికి హిందువులు పోతే తప్పేంటి? అని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని మండిపడ్డారు. భాగ్యనగరంలో హిందూ సంఘాలను, బీజేపీ కార్యకర్తలందరినీ అరెస్ట్ చేయడం మూర?త్వం అని పేర్కొన్నారు. పెద్దమ్మ గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయకుండా.. శాంతియుతంగా పూజలు నిర్వహించే హిందూ సంఘాల నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గం అని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. బంజారాహిల్స్ పెద్దమ్మ టెంపుల్‌కి వెళ్తారనే సమాచారంతో రామచందర్ రావును ముందస్తుగా పోలీసులు గృహ నిర్బంధం చేశారు.







# ఉద్యోగులకు సెలవులు రద్దు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణకు భారీ వర్ష సూచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదారాబాద్‌తో పాటు వరద ప్రభావం ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలపై సీఎం అధికారులకు ఆదేశాలిచ్చారు. హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసులకు సీఎం సూచించారు. రాబోయే మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలని సీఎం కీలక ఆదేశాలిచ్చారు. హైదరాబాద్‌తో సహా వరద ప్రభావిత జిల్లాల్లో నివారణ చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.



# బీజేపీలో చేరుతున్నారా

ప్రజా గొంతుక డెస్క్ ఒకసారి పార్టీలోకి వచ్చాక కార్యకర్తలకు మీరేం పదవులు ఇప్పించుకోలేరు, మీకు టికెట్ గ్యారంటీ కూడా ఉండదంటూ చేరే నేతలకు రాజసింగ్ హెచ్చరిక చేశారు. బీజేపీలో చేరిన తర్వాత, మీరు కోరుకున్నది మీ అసెంబ్లీలో, మీ జిల్లాలో, మీ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరగదు అంటూ రాజాసింగ్ కౌంటర్ వేశారు



# కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్‌కుపంపుతాం..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ అస్తిత్వ చిహ్నామైన బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి వేరు చేసి రేవంత్ సర్కార్ రూపొందించిన కాంగ్రెస్ తల్లిని అన్ని జిల్లాల కలెక్టరేట్ ప్రాంగణాల్లో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అధికారం ఉంది కదా.. అని తెలంగాణ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ తల్లి విగ్రహాలు ఎక్కువ రోజులు నిలబడవని ఆమె స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ముమ్మాటికీ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. మీ కాంగ్రెస్ తల్లి విగ్రహాలను సకల మర్యాదలతో గాంధీభవన్‌కు పంపిస్తామని కవిత ట్వీట్ చేశారు.



## వివాహ వార్షికోత్సవం సందర్భంగా శివాలయంలో

# రుద్రాభిషేకం అర్చన కార్యక్రమం

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:12 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా మున్సిపాలిటీ నందు శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానం నందు ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు ధరణి యొక్క వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక అహల్యా శివాలయంలో స్వామి వారికి రుద్రాభిషేకము అర్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటి ఉపాధ్యక్షులు బందిలి పెద్ద సైదులు, అధ్యక్షులు పిల్లి తిరుపతయ్య ,మంద నర్సిరెడ్డి,మాధవరం నరేందర్ రావు, మరియు పుట్ట శ్రీను, కర్ణ రమణారెడ్డి, అధ్యక్షులు మరియు వేద బ్రాహ్మణులు స్వామి వారి ఆశీస్సులు తెలియజేశారు



# ముదిరాజ్ ఆవిర్భావ సభకు తరలి వెళ్లిన ముదిరాజులు..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు 12//మంగళ వారం హైదరాబాద్ లో జరిగే ముదిరాజ్ ఆవిర్భావ సభకు హత్నూర మండల పరిధిలోని అన్ని గ్రామాలనుండి వేలాది మంది ముదిరాజులు స్వచ్ఛందంగా తరలి వెళ్లారు.జై ముదిరాజ్ జై జై ముదిరాజ్,నీలం మధు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యతను చాటి చెప్ప టాని కే ఈ ఆవిర్భావ సభకు తరలి వెళ్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, సత్యం, అంబటి అర్జున్,మణి దీప్,ఆంజనేయులు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి కుంకుమార్చన

# అడ్డుకున్న పోలీసులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బంజారా హిల్స్ పెద్దమ్మ తల్లి గుడి వద్ద నిర్వహించాల్సిన కుంకుమార్చన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. హిందూ సంఘాల పిలుపు మేరకు అమ్రాబాద్ నుండి బయలుదేరిన బీజేపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని అమ్రాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ చర్యపై నాగర్‌కర్నూల్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పెద్దమ్మ తల్లి గుడి వద్ద కూల్చివేతలు జరగడాన్ని హిందూ సంఘాలు వ్యతిరేకించినప్పటికీ, ఆలయాన్ని కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోకుండా బీజేపీ నాయకులపై కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుడులపై దాడులు, కూల్చివేతలు పెరిగాయని ఆరోపించిన గంగిశెట్టి నాగరాజు, పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని తిరిగి నిర్మించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, హిందువులను చైతన్యం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో గద్దె దింపుతారని హెచ్చరించారు. అమ్రాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జబ్బు కృష్ణ యాదవ్, మండల కార్యదర్శి భోగరాజు శంకర్, రాసముల సాయి, కంచర్ల అజయ్‌లను ఈ సందర్భంగా పోలీసులు అరెస్ట్ చేశారు.

# రైతు బీమా గడువు పొడిగించాలి

## సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ రైతు బీమా దరఖాస్తు గడువు మూడు రోజుల సమయం ఉండడం వలన రేపటితో గడువు ముగుస్తుంది కావున రైతులు బ్యాంకుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ కొంతమంది రైతులు కొన్ని కారణాల వల్ల అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు.కావున ప్రభుత్వం ఆలోచన చేసి రైతు బీమా దరఖాస్తు గడువు పొడిగించాలని సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్




కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో స్థానిక పోలీసులు బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు.ఇటీవల కూల్చిన బంజారా హిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో హిందూ సంఘాలు కుంకుమ అర్చన, పూజాలు ఏర్పాటు చేసిన సందర్భంగా కులకచర్ల పోలీసులు పూజా కార్యక్రమంకు వెళ్లడానికి సిద్ధమవుతున్న మండల బిజెపి ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.అరెస్టును నిరసిస్తూ దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూప్రభుత్వ పొలంలో ఆలయం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ కన్ను సన్నులలో పనిచేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు 100 సంవత్సరాల పైబడి ఉన్న ఆలయాన్ని కూల్చడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మెప్పుకోసం హిందువుల దేవాలయాలు పడగొడుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇకనైనా స్పందించి అమ్మవారి గుడి పునిర్నిర్మానం చెయ్యని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా హిందూ సంఘాలు,బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్రలింగం,మాజీ ఎంపిటిసి అంజిలయ్య,గుండుమల శేఖర్, ఉన్నారు.

# ఏ. ఐ ఎస్. ఎఫ్ 90. వ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ముందు. ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం...... జెండా ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 90 సంవత్సరాలు అవుతుందని ఆగస్టు 12 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నోలో బినారస్ విశ్వవిద్యాలయంలో. భగత్ సింగ్ రాజు గురు సుగుదేవ్ ఆజాద్ ప్రేమ్ నారాయణ్ భార్గవ్ బబ్రుద్దీన్ వారి నాయకత్వాన 1936 ఆగస్టు 12 ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన విద్యార్థి సంఘం భారతదేశంలో మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ పని ఆనాడు బానిస చెర నుండి మాతృభూమి విముక్తికై విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ స్వసంత్రం ఆ జన్మకు అని పంతం వీడం అంటూ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని భరతమాత బానిస సంఖ్యలను నుంచి విముక్తి కావాలని 90వ సంవత్సరంలో అడుగుపెట్టిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ ఏ ఎస్ ఎఫ్ నాయకులు సంపత్ ప్రశాంత్ రాజు శ్రీకర్ గణేష్ హర్ష మరియు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు దశరథ్ బాలరాజ్ ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులు స్వచ్ఛంద సంస్థ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ వారుబాలికల సాధికారతపై దృష్టి పెట్టిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ వాయిస్ 4 గర్ల్స్, ఇప్పుడు బాలికల కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ,జీవన నైపుణ్యాలు మరియు లింగ సమానతపై అవగాహన పెంచడంపై దృష్టిసారించిందని జీసీఎంఓ సునీత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వరలక్ష్మి అన్నారు.ఈ క్రమంలో బండ వెలికిచర్ల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో "గల్స్ ఫర్ చేంజ్ %-%పర్ ప్లేస్" పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరం ప్రారంభమైంది.వాయిస్ 4 గర్ల్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం బాలికలతోనే సాధ్యం అన్నారు.బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు బాలికలుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోంది. అందుకే,ప్రతీ సంవత్సరం బాలికల కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులు ఈ శిబిరాల ప్రయోజనాన్ని పొందారు.ఈసారి బండ వెలికిచర్ల బాలికల పాఠశాలలో జరుగుతున్న శిబిరానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ ఐశ్వర్య సమర్థవంతంగా నాయకత్వం వహించగా,హరిప్రియ,పూజ, అంజలి,సంజన,మల్లిశ్వరి,పూజిత,స్రవంతి,మహాలక్ష్మి,మానస కౌన్సిలర్లు చురుకుగా పాల్గొంటున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వరలక్ష్మి శిబిరానికి మార్గనిర్దేశనం చేసి,ప్రోత్సాహం అందిస్తున్నారు.విద్యార్థులకు లింగ సమానత,మానసిక ఆరోగ్యం, సంబంధాలు,హక్కులు,బాధ్యతలు వంటి కీలక అంశాలపై చర్చలు, సమూహ చట్టాలు,చెడు అలవాట్లపై మరియు ఆటల ద్వారా శిక్షణగా ఇవ్వబడుతోంది.ప్రతి రోజూ విద్యార్థులు ఎనర్జైజర్ ఆటలతో ప్రారంభించి, అనుభవాలను పంచుకునే సెషన్లు మరియు ఆలోచనను ఉద్రేకపరచే చర్చల్లో పాల్గొంటున్నారు.ఈ క్రియాకలాపాలు బాలికలలో స్వీయ అవగాహన పెంపొందించడమే కాకుండా సమానత్వంపై దృక్పథాన్ని నిర్మించడంలో సహాయపడుతాయని వారు సూచించారు."బాలికలు వాయిస్ శిబిరాల్లో పాల్గొన్నప్పటి నుంచి తమ చుట్టూ ఉన్న లింగ వివక్షను ప్రశ్నించడం మొదలుపెట్టారు.ఈ మార్పు చూడడం గర్వకారణం."శిబిరం ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను సృజనాత్మక ప్రజెంటేషన్‌ల రూపంలో ప్రదర్శిస్తారు.అనంతరం వారందరికీ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయబడతాయని తెలిపారు.ఈ విధంగా వారు లింగ సమానత కోసం పోరాడే యువ అంబాసిడర్లుగా ఎదిగే దిశగా ముందడుగు వేస్తారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉన్నారు.




# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి అధ్యాపకుల విద్యార్థుల సహకారంతో ఈ కాలేజీ పూర్వ విద్యార్థి కీర్తిశేషులు జెర్సీ బాల్రాజ్ గౌడ్ గారి జ్ఞాపకార్థం కాలేజ్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు , అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. అవసరమన్న వారికి ఆపదలో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన విషయంలో రాష్ట్రంలోనే ముందుండాలని అన్నారు. మన జిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు కూడా రక్తాన్ని అందిస్తున్నామని, మన జిల్లాలోని జిల్లా అధికారులు, మరియు సిబ్బంది తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ప్రతి ప్రజావాణిలో కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం రాజన్న , కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రఘుకుమార్, దస్థిరం, నరసింహం, రమేష్ రెడ్డి, కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్ రావు, సుధాకర్, కీర్తిశేషులు బాలరాజు గారి భార్య, పిల్లలు, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.



# మల్యాల లో ఘనంగా తిరంగా ర్యాలీ





ప్రజా గొంతుక/మల్యాల త్రివర్ణ పతాక వైభవాన్ని చాటడంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ ఒక బృహోత్తర మైన కార్యక్రమం మల్యాల మండల కేంద్రంలో మంగళవారం గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతి సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఈ క్యార్యక్రమంలో మనమందరం వాలంటరీగా మారుదాం .ఈ కార్యక్రమంలో వాగ్దేవి స్కూల్. సాయి శ్రీనివాస విద్యాలయం. కాలేజీ విద్యార్థులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, పలు పార్టీ నాయకులు, తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా మందమరి మంగళవారం చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో షేర్ చేసిన కేసులో మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటువంటి చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసులు హెచ్చరించారు.జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ ( ఎన్ సి ఎం ఈ సి ) అందించిన సమాచారం ఆధారంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. దీనిపై స్పందించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేశారు. అనంతరం, మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి దర్యాప్తు చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాకు వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి, “నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్‌లో చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసినా, ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదు అనే భ్రమలో చాలామంది ఉంటున్నారు. కానీ, వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా చట్టం దృష్టిలో ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి” అని స్పష్టం చేశారు.ఇంటర్‌నెట్‌లో చిన్నారుల అశ్లీలతను వెతకడం, ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం అత్యంత తీవ్రమైన నేరాలు. ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపైనా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి, చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంకు సిగ్గు చేటు. బిఆర్ఎస్వి నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్రామకృష్ణాపూర్ మంగళవారం ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు మేరకు చలో గాంధీ భవన్ ముట్టడి నిరసన కార్యక్రమం ఉండటంతో పోలీసులు ముందుస్తూ అరెస్ట్ చేసి రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ కు బిఆర్ఎస్వి నాయకులు రామిడి లక్ష్మీకాంత్,చంద్ర కిరణ్, గోనె రాజేందర్, కురుమ దినేష్, మాచర్ల కుమార్ , కాంపల్లి శ్రీకాంత్ లను తరలించారుఈ సందర్బంగా బిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇవ్వాళ రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ లేదు. విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదు.రెండు లక్షల ఉద్యోగాలు లేవు.గురుకులాల పరివేక్షణ లేదు.రాష్ట్రములో ప్రభుత్వ బడులను గాలికి వదిలేసింది.రాష్ట్రములో ప్రైవేట్ స్కూల్స్ అక్రమంగా ఫీజుల,పాఠ్యపుస్తకాల,దుస్తుల,టై,బెల్ట్ ల పేర్లతో దోపిడీ చేస్తావుంటే వాటిని రేవంత్ రెడ్డి సర్కార్ నిరోదించే పరిస్థితి లేదు.మహాలక్ష్మి పేరుతో 2500 మహిళలకు మోసం కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తామని మోసం మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇస్తాను మోసం నిరుద్యోగ భృతి లేదు మీ ప్రజాపాలనంత మోసం దగా కుట్ర నయవంచన ప్రతిదానికి ముందుస్తూ అరెస్ట్ లు చేయడం ప్రభుత్వం మానుకోవాలి.ఇది ప్రజాస్వామ్యం కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కులను,స్వేచ్ఛను హరించడమే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇవాళ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంను కూని చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.తక్షణమే ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యారంగానికి 15% బడ్జెట్ ను కేటాయించాలి అని డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ ను ఖండించిన మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 12)ఓట్ల చోరీ గురించి ప్రశ్నిస్తే కేసులా, ఇది ప్రజాసమ్యమా లేక రాచరికమా, అని ప్రశ్నించారు, హాఫిజ్ మొల్సాబ్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును కలరాస్తున్న బీజేపీ ఎన్నికల కమిషన్ ను గుప్పిట్లో పెట్టుకొని అడ్డదారిలో బీజేపీ గద్దెనెక్కింది అని ఆయన పేర్కొన్నారు,బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో ఓట్ల చోరీ తో గద్దె నెక్కింది అని అన్నారు, ఇది అన్యాయం అని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం తగదు అని అన్నారు, మన రాజ్యాంగని అపహాస్యం చేస్తున్న బీజేపీ కి బుద్ది చెప్పవలసిన అవసరం ఉంది అని అన్నారు, ప్రతి ఒక్కరు మన ఓటు కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గారికి అండగా నిలబడుదాం అని పిలుపునిచ్చారు.



వెంకటాపురం మండలం ఆగస్టు 12 ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా వాజేడు మండలం ప్రగళ్ళ పల్లి, కొప్పుసూరు గ్రామాల మధ్యలో కోకిల మల్లికార్జునరావు ద్విచక్ర వాహనం ను చత్తీస్గడ్ నుంచి వస్తున్న కారు ఢీకొట్టిన కారు. ఈ ప్రమాదంలో గాయపడ్డవారిని ఉదయం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వెంకటాపురం హాస్పిటల్ డాక్టర్ పరీక్షించి కాలు మూడుచోట్ల విరిగింది అని ధ్రువీకరించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలంతరలించారు .ఈ ప్రమాదం పై పూర్తి సమాచారం పోలీసువారి విచారణలో,.తెలియాల్సి ఉన్నది.



## భద్రాచలం నుండి వెంకటాపురం బస్సు సౌకర్యం కల్పించాలి



వెంకటాపురం ఆగస్టు 12 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: వెంకటాపురం, మండలం సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండలం ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ భద్రాచలం వెళ్లి ఆర్టీసీ డిపో మేనేజర్ బి తిరుపతి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మరియు అసిస్టెంట్ మేనేజర్ రామయ్య గారిని కలవడం జరిగింది. గత రెండు నెలలుగా ఆర్టీసీ సర్వీసులు లేక వృద్ధులు, అనారోగ్య బారిన పడిన వారు మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రావాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని రావాల్సి వస్తుంది ఎదిర, ఆలు బాక, అబ్బాయి గూడెం, సూర వీడు ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఆలు బాకా పాఠశాలకు రావడం జరుగుతుంది కానీ పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం లేక చదువుకోలేక రోజుకు 100 రూపాయలు నుండి 150 రూపాయలు ఖర్చు వస్తుందని పాఠశాలకు రాలేకపోతున్నారని వారు ఇబ్బంది పడుతున్నారు. ఆర్టిసి డిపో మేనేజర్ గారు వెంటనే స్పందించి నాలుగు బస్సులు వెంకటాపురం కి వేచినారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భద్రాచలం మాజీ మండల అధ్యక్షులు ములి శెట్టి రామ్మోహన్ నాయుడు,నేటి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, నాగబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ కె ఎల్ మహేంద్ర



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కాసిపేట మంగళవారం కామ్రేడ్ కె.ఎల్. మహేంద్ర 18వ వర్ధంతిని కాసిపేట (టు) గనిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించినారు అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక సంఘాల నిర్మాతగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా, సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు గా వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గా విస్తరించిన ఆయన జీవితం దశాబ్దాల భారత కార్మికోద్యమ సజీవ చరిత్ర.కామ్రేడ్ కె.ఎల్.మహేంద్ర జీవితం ప్రజల కోసం పని చేసే వారందరి కి, ముఖ్యంగా కార్మిక రంగంలో పనిచేసే వారికి స్ఫూర్తినిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. సింగరేణిలో లాభాల వాటాని సాధించిన ఆ మహనీయుడు వర్ధంతి సందర్భంగా కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో వారికి నివాళులర్పించి వారి సేవలను స్మరించుకోవడం జరిగినది.ముఖ్యంగా ఈ రోజు సింగరేణి కార్మికులు ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థలో వచ్చిన లాభాల నుండి లాభాల వాటా పొందుతున్నామంటే కే.ఎల్ మహేంద్ర గారి ఆనాటి పోరాట ఫలితమే. ఆనాడు ఆయన కార్మికుల్లో అందించిన చైతన్యంతో 10% శాతం ఉన్న లాభాల బోనస్ ను నేడు 33% శాతం కి తెచ్చుకోగలిగామనివారన్నారుఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి.నరసయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ బొద్దుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు కొత్తపల్లి కృష్ణ చారి, రాజ్ కుమార్, ఏరియా నాయకులు సుర మల్ల వినయ్ కుమార్ కమిటీ సభ్యులు కేతన్, ముక్కెర కుమార్,రాజ కొమరయ్య, రత్నం రాయలింగు, అంజద్ ఖాన్, సాగర్, బిలావత్ తిరుపతి, రత్నం నవీన్, శశి కుమార్, వివేక్, సురేష్, తిరుపతి, శేఖర్, వంశీ, వినయ్, సంతోష్ కార్మికుల పాల్గొన్నారు

## పద్మ శ్రీ యస్ ఆర్ రంగనాథన్ జయంతి
### ( జాతీయ గ్రంథాలయ దినోత్సవం )




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటిగా ప్రిన్సిపాల్ నళిని శ్రీ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలను ఎలా ఉపయోగించుకోవాలో గ్రంథాలయాల ఉపయోగాలను వాటి విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసినారు.కళాశాల గ్రంథ పాలకుడు అనుముల మోహన్ మాట్లాడుతూ రంగనాథన్ షియన్ లో 1892 అతి సాధారణ మధ్యతరి కుటుంబంలో జన్మించి బిఎ ఆనర్స్ మరియు మద్రాస్ విశ్వవిద్యాలయంలో పీజీ మ్యాస్ ను కంప్లీట్ చేసి ఇంగ్లాండ్లో లైబ్రరీ సైన్స్ చదివారు. తన జీవితకాలంలో ప్రొఫెసర్ గా పని చేస్తూనే గ్రంథాలయ అభివృద్ధికి మరియు గ్రంథా పాలకుల అభివృద్ధికి ఎంతో కృషి చేసినటువంటి ఎస్ ఆర్ రంగనాథన్ సెప్టెంబర్ 27 1972లో మరణించారు. అని తనసేవలను కొనియాడినారు. మరియు గ్రంథాలయాల కృషికి గాను భారత ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాన్ని తనకు బహుకరించి 100 రూపాయల తపాలా బిళ్ళను కూడా ప్రచురించింది అని తన యొక్క సేవలను మరియు విశిష్టతను గురించి వివరించినారు. అనంతరం విద్యార్థులకు గ్రంథ పాలకులు మోహన్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి అంతోటి తిరుపతి రావు ఇతర అధ్యాపకులు లక్ష్మీకాంతం పద్మావతి రమేష్ రాజేందర్ ప్రియ కుమార్ రెడ్డి మురళీకృష్ణ ఆఫీసు సిబ్బంది యుడీసీ మదర్ సాహెబ్ జస్వంత్ అరుణ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టె నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నానని మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి అన్నారు.మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దుఇస్తామన్నమాట ఆలస్యమైంది సమీకరణాలు కుదరటం లేదు అంటున్నారు. ఎందుకు కుదరటం లేదు సమీకరణాలని ప్రశ్నించారు.ఎవరడ్డుకుంటున్నారు రాకుండా నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామనిపార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామనిఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందని అన్నారు.9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే,ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటిఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా పని చేశాను నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది ప్రభుత్వ దవాఖానక పోతే పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైవేటు పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నాయి పేదవాళ్ల కండగా ఉండాలని నేను కష్టపడుతున్న ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదని అన్నారు.

## కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపి గౌతమ్ ను కలిసిన. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ ఎల్లారెడ్డి. నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు ముఖ్యమైన డిమాండ్లు, సూచనలు సమర్పించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రధాన డిమాండ్లు:బేస్‌మెంట్ లెవల్ పేమెంట్ల ఆలస్యం నివారణ %-% నిర్మాణం పూర్తయినా, ఫోటోలు అప్‌లోడ్ చేసినా, నెల రోజులైనా చెల్లింపులు జమ కాని లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు చేయాలి.మునుపటి బేస్‌మెంట్‌ల ఆమోదం %-% పథకం ప్రారంభానికి ముందు నిర్మించిన బేస్‌మెంట్‌లకు ఆమోదం ఇచ్చి చెల్లింపులు విడుదల చేయాలి.చిన్న ప్లాట్లలో %+%o1 అనుమతి %-% ప్రభుత్వ పరిమితి కంటే చిన్న ప్లాట్లలో కూడా %+%o1 నిర్మాణం అనుమతించాలి.ప్లాట్ సైజు సడలింపు %-% 400-600 చదరపు అడుగుల పరిమితిలో 20 చదరపు అడుగుల వరకు భిన్నత అనుమతించాలి.అసిస్టెంట్ ఇంజనీర్‌ల నియామకం %-% ప్రతి మండలానికి ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌ను నియమించి పర్యవేక్షణ బలోపేతం చేయాలి.మంజూరైన ఇల్లు ఇంకా నిర్మాణం ప్రారంభించని సందర్భాల్లో, ప్రభుత్వం సంబంధిత వారికి సహకారం అందించడంతో పాటు, ఇతర అర్హుల కుటుంబాలకు కూడా అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రయోజనం అందించాలిచిన్న లోపాల సవరణ %-% నిర్మాణంలో చిన్న లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుతూ చెల్లింపులు విడుదల చేయాలి.ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపి గౌతమ్ . ఎమ్మెల్యే డిమాండ్లకు సానుకూలంగా స్పందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 13 ఆగస్టు 2025



# సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల సిపిఎం పార్టీ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరు మీద నెల రోజుల్లో నిరుపేదలను, అసంఘటిత కార్మికుల ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పేరుతో 62 లక్షల ఓట్లను తీసివేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా మారి బిజెపికి ఓట్లు పడని ప్రాంతాలలో ఏదో ఒక పేరుతోటి ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు. ఈ పరిణామం ప్రజాస్వామ్యం వ్యతిరేకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, రాగిరి కృష్ణయ్య, గోశిక కరుణాకర్, నాయకులు బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, తూర్పునూరి మల్లేశం, కొండే శ్రీశైలం, బాలరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో 87,500/- రూపాయల రెండు చెక్కులను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు తో చెక్కుల మంజూరు అయినాయని తెలియజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు.రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో రూ. 87,500 విలువైన 2 చెక్కులను లబ్ధిదారులకు1) కోమటి శ్రీనివాసరావు-రూ 60,000/-2) పార్శపు రాణి -రూ 27,500/- కి అందజేసినారు. ఈ సందర్బంగా తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకా చౌదరికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకటరవి మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం జల్లేపల్లి ప్రసాద్ భాద సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు రోడ్డుభద్రతపై నియమాలు పాటించాలి

### లేకపోతే ప్రాణాలకు ముప్పు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమర్రి మంగళవారం టోల్‌గేట్ గెస్ట్‌హౌస్‌లో, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు, ట్రాలీ, ట్రాక్టర్, వ్యాన్ డ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవీందర్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ సరైన లైసెన్స్ కలిగి ఉండాలి. రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. అలాంటి నిర్లక్ష్యం ప్రాణాలను బలితీసుకోవడమే కాకుండా కుటుంబాలను రోడ్డున పడేస్తుంది అని హెచ్చరించారు.సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ "అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం. ఇటీవల బైక్‌లపై అధిక వేగంతో డ్రైవింగ్ చేస్తూ అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్, రామక్రిష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్, సోమగూడెం ఎస్ఐ ఆంజనేయులు, రెండవ ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐలు మిలన్, మజిత్ ఖాన్ పోలీసులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ హైదరాబాద్ లోని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించారు.సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి భార్య స్వరూప . అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి విట్టల్ రెడ్డి గారి భార్య స్వరూప గారికి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారికి విట్టల్ రెడ్డి గారి కుటుంబసభ్యులు కృత్జ్ఞతలు తెలియజేసారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ కు గొల్ల కురుమల సమస్యపై వినతి పత్రం అందజేసినడాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్.

మేడిపల్లి మండలం/ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి 42 బిసి రిజర్వేషన్లు అమలుపరచాలని సమస్యపై వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్. అశోక్ యాదవ్ మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని, పాడి పశు వులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని, చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని, స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచుల మరియు విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని, నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్, జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించలని వినతి పత్రం అందజేశారు. అనంతరం బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు

# రేవంత్ సర్కార్ పైనే ఉద్యమకారుల ఆశలు



వలిగొండ ఆగస్టు 12 ప్రజా గొంతుక ప్రతినిధి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైనే ఉద్యమకారుల ఆశలు చిగురుస్తాయని నమ్మకం ఉందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కాలంలో ఉద్యమకారులు నష్టపోయారని ప్రతి చోట ఉద్యమకారులు నేలకొరుగుతున్నారని గమనించిన రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం సంతోషించామని కానీ వెంటనే అమలు చేసి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన అన్నారు ఆ దిశగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు



# జనప్రియలో డ్రైనేజీ సమస్యకు మందమల్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో శాశ్వత పరిష్కారం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బస్తీ బాట" కార్యక్రమంలో వెలువడుతున్న ప్రధాన సమస్యల పరష్కారం కోసం ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డినినెమలి అనిల్ కుమార్ కలిసి పలు సమస్యలను వివరించి వినతిపత్రాలని అందజేయడం జరిగింది,సానుకూలంగా స్పంచించిన పరమేశ్వర్ రెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి ప్రధాన సమస్యగా ఉన్న జనప్రియ టౌన్షిప్ డ్రైనేజీ వ్యవస్థను మార్చేవిధంగా త్వరలో బాక్స్ డ్రైనేజీ ఎక్సటెన్షన్ పనులను మొదలుపెట్టాలని కోరారు,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తండ్రా శ్రీకాంత్ రెడ్డి ,జనప్రియ టౌన్షిప్ అసోసియేషన్ సభ్యులు గణేశ్ ,ఆంథోనీ ,దయాకర్ రెడ్డి ,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలంలో నిలువెత్తు దోపిడిగా మారిన మీసేవ కేంద్రం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల పరిధిలో ఇష్ట రాజ్యంగా చెలరేగిపోతున్న మీసేవ కేంద్రాలు ఇన్కమ్ సర్టిఫికెట్ అప్లై చేయాలంటే 45 రూపాయలు చలానా తీసుకోవాలి కానీ మీ సేవ కేంద్రంలో 100 రూపాయలు రుసుము వసూలు చేస్తున్నారు. ఇదేంటి అని అడగ్గా మీరు కావాలంటే అప్లై చేసుకోండి లేకపోతే ఇక్కడ నుంచి వెళ్ళండి అంటూ బెదిరింపులకు దిగుతారు. ఈ మీసేవ కేంద్రం తాహసిల్దార్ కార్యాలయనికి దగ్గర ఉండటం వల్ల హద్దు అదుపు లేకుండా దందాకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యక్తి అధికార పార్టీ కి చెందడ వలన అధికారులు ఈ మీసేవ కేంద్రంపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. ఇకనైనా ఆ మీసేవ కేంద్రంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిరసన ...



ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు12//విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ ఎఫ్ ఐ మెదక కమిటీ సభ్యులు అజయ్ కుమార్ అన్నారు.మంగళ వారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో , కే జి బి వి గురుకులాలలో అనేక సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.తాను స్వయంగా కళాశాలలు ,పాఠశాలలు సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఎస్టీ,ఎస్సీ, బీసీ,హాస్టల్స్ భవనాలు శిథిలావస్తలో ఉన్నాయని వాటికి కొత్త భవనాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా కౌడిపల్లి లో డిగ్రీ కళాశాల కు సొంత భవనం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.మెదక్ జిల్లా కేంద్రంలో పీజీ, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో అక్షయ పాత్ర రద్దు చేసి పాఠశాలలోనే వంట చేసే విధంగా చూడాలని ఆయన తెలిపారు.విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు అజయ్ కుమార్,అర్జున్,అభిలాష్, విఘ్నేష్,నాగరాజు,తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# చెడే లక్ష్మీనారాయణ జయంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు మధిర వాస్తవ్యులు కీర్తిశేషులు చెడే లక్ష్మీనారాయణ జయంతి సందర్భంగా బత్తుల శ్రీనివాసరావు సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చెడే లక్ష్మీనారాయణ పేరుమీద అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషమని 35 సంవత్సరాలు వాళ్ళ సంస్థల లో పనిచేసినందుకు ఆయన మీద ఉన్న ప్రేమతో ఇక్కడ వృద్ధులందరికీ ఆహారం అందిస్తున్నానని మీ కుటుంబాల్లో ఏదైనా కార్యక్రమాలు ఉంటే ఇక్కడ ఆదరణ ఫౌండేషన్ లో సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు మణికంఠ పచ్చల వ్యవస్థాపకరాలు శివలీల పాల్గొన్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నేను క్రికెట్ ఆడిన మైదానం ఇప్పుడు నా చేతుల మీదుగా అభివృద్ధి : మంత్రి వాకిటి శ్రీహరి




ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-12/08/2025మక్తల్ మినీ స్టేడియంలో క్రీడా అభివృద్ధి పనులకు మంత్రి శ్రీహరి శ్రీకారం వాకింగ్ ట్రాక్ నుంచి టెన్నిస్ మైదానం వరకు ు మక్తల్ స్టేడియానికి నూతన వసతులుమక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో వివిధ క్రీడా అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు నేడు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి వాకింగ్ ట్రాక్, కోకో, వాలీబాల్, టెన్నిస్ మైదానాలు సహా పలు క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం పలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారు, ఎండీ సోనీ బాలదేవి గారు, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ దేవి వ్రతం దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ గౌరీదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ గౌరీ దేవి వ్రతాన్ని వీక్షించారు. తదుపరి ఒకరికి నొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, దేవాలయ అర్చకులు అశోక్ మిత్రా, కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, భక్తులు గుండా సువర్ణ, ఉగ్గము యాకమ్మ దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి వేడుకలు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్,రాజీవ్ సర్కిల్ నందు పేద ప్రజల ఆరాధ్య దైవం,బడుగు బలహీన వర్గాలఆశాజ్యోతి,ప్రజానాయకుడు,పాలమూరు పులిబిడ్డ,జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం ముదిరాజ్ గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళు లర్పించిన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) మరియు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియే షన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనే యులు (అంజి) తో పాటు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు వంట భాస్కర్, ఎస్వీఆర్ రాజు యాదవ్, టి శ్రీను మాజీ కౌన్సిలర్, చేపల చిన్న, నెంబర్ నరసింహ, ఎర్రమట్టి వీధి రాజుతదితరులుపాల్గొన్నారు.



# దళితుల పై దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 12:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పాముండ గ్రామనికి చెందిన 10 దళిత కుటుంబాలు గత 30 సంవత్సరాల క్రితం నుండి అదే గ్రామంలో సర్వేనెంబర్ 128 లో బత్తుల వీరయ్య బండమీద పల్లి, దొడ్ల జశ్వంత్ గార్ల దగ్గర 29 గుంటల భూమిని కొనుగోలు చేసి కబ్జాలో ఉండి గుడిసెల నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారని,ఈ మధ్యనే ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇల్లు ఎరుపుల జానకికి మంజూరు కావడం జరిగిందని ఇట్టి ఇంటి నిర్మాణాన్ని 128 సర్వే నెంబర్ లో నిర్మాణాన్ని కొనసాగిస్తుండగా అదే గ్రామానికి చెందిన నాగానోల ఆంజనేయులు, మల్లేష్, దశరథ,చిన్న మల్లేష్,పోచయ్య ఇతరుల తో వచ్చి ఇట్టి భూమి మాది ఇక్కడ ఉన్న భూమి పై మీకు ఎటువంటి హక్కులు లేవు అన్ని మహిళలు అన్ని చూడకుండా బూతు మాటలు తో పాటూ కులం పేరుతో తిడుతూ దాడులుకు పాల్పడ్డారని అట్టి వ్యక్తులపై విచారణ చేపట్టి వెంటనే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో దళిత కుటుంబాలతో కలిసి ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు.ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందం సిపిఐ నాయకులు మైసయ్య, భాస్కర్ దశరథ, మంగళ శేఖర్, వెంకటేష్ ,ప్రభాకర్ ,తదితరులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర దినోత్సవం రోజున మాంసహారఅమ్మకాలుపూర్తి నిషేధం

హాలియా మున్సిపాలిటీ కమిషనర్ .......ఎం రామ దుర్గారెడ్డినల్గొండ జిల్లా ప్రతినిధి షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు:12 భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 2025 ఆగస్టు 15వ తేదీ శు క్రవారం నాడు హాలియా పట్టణంలో చికెన్, మటన్ మరియు ఫిష్ అమ్మకాలు, కొనుగోళ్లు పూర్తిగా నిషేధించబడినవి.పట్టణంలోని చికెన్,మటన్ మరియు ఫిష్ షాపు యజమానులు ఆ రోజున ఎట్టి పరిస్థితులలోనూ మాంసం అమ్మరాదు. అదేవిధంగా పట్టణ ప్రజలు కూడా ఆ రోజున మాంసం కొనుగోలు చేయరాదు.ఉల్లంఘన చేసిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.కావున పట్టణంలోని వ్యాపారులు మరియు ప్రజలు ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించగలరు.



# నారాయణపేటలో రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్/12/08/2025 సమైక్యత సామరస్య సందేశంతో నారాయణపేటలో సద్భావన జ్యోతి యాత్ర కృష్ణ బ్రిడ్జ్ నుంచి జిలాల్పూర్ వరకు ఘనంగా సాగిన సద్భావన జ్యోతి యాత్ర ప్రజా సమైక్యతకు ప్రతీకగా, కుల-మతాల మధ్య సామరస్యానికి చిహ్నంగా, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి సద్భావన స్ఫూర్తిని పునరుద్ధరించే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర ఈరోజు (మంగళవారం) ఉదయం 11 గంటలకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు నుండి కృష్ణ మండలం టై రోడ్ గుండా, మక్తల్ మున్సిపల్ టౌన్ ద్వారా నారాయణపేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశించింది.జిల్లా డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి గారు యాత్రకు నాంది పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి సద్భావన సందేశం దేశంలోని ప్రతి హృదయంలో నిలిచిపోవాలి. దేశ ఏకత్వం, సామరస్య భావన కోసం మనమంతా ఒక్కటై ముందుకు సాగాలి. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరం సమానంగా జీవించే సమాజం కోసం సద్భావన స్ఫూర్తిని కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర జాతీయ అధ్యక్షుడు దొరై గారు, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి గారు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుజేంద్ర శెట్టి గారు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ/వార్డు అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై యాత్రకు ఘన స్వాగతం పలికారు.కృష్ణ బ్రిడ్జ్ వద్ద స్వాగతం అనంతరం, బైక్ ర్యాలీ రూపంలో యాత్రను కొనసాగించి, చివరగా కర్ణాటక సరిహద్దు జిలాల్పూర్ గ్రామం వద్ద వీడ్కోలు పలికారు.



# వెంకటాపురం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో ఖమ్మం జిల్లా వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనద ఈ యొక్క వైద్య శిబిరంలోడాక్టర్ ప్రశాంత్ సాయి రెడ్డి వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల లక్ష్మీ రెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ బొగ్గుల సత్యనారాయణ రెడ్డి గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బూసుపల్లి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యం మందిర్ ఆఫీసర్ కుమారి ఏఎన్ఎం అరుణ ఆశా వర్కర్లు వరలక్ష్మి నాగమణి సునీత తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికివిరాళంఅందజేత.

తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్. మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:12: పోచమ్మ తల్లి గుడి పునర్నిర్మానానికి మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి, సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ "చొప్పరి వరలక్ష్మి సాగర్" ముదిరాజ్, 50,116 (యాభై వేల నూట పదహారు) రూపాయాల విరాళాన్ని, ఆ గ్రామ పోచమ్మ గుడి కమిటీ సభ్యులకు మంగళవారం నాడు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వరలక్ష్మి సాగర్ మాట్లాడుతు, జాలపల్లి గ్రామంలో అత్యధిక వర్షాలు సమయానికి సహకరించేలా పడి మంచి పంటలు పండాలని రైతులు, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, మంచిగా కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని అమ్మవారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు, రాంరెడ్డి గిరి తిరుపతి కరుణ, బూర గంగాధర్, మహిపాల్ గౌడ్, లక్ష్మారెడ్డి, చెట్కూరి సంపత్, కమిటీ సభ్యులు నర్సింలు,ఓంకార్,రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 13 ఆగస్టు 2025

# ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను కచ్చితంగా ప్రదర్శించాలని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు.

**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్**




మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం 2025 పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాలలోని సమావేశ మందిరంలో పిఐఓ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ చీఫ్ కమిషనర్ మరియు కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రా లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ఆర్టిఐ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ దరఖాస్తులు మరియు ఫిర్యాదులు తక్కువ అందిన 3 జిల్లాలలో కామారెడ్డి జిల్లా ఒకటని అందుకు అధికారులను అభినందించారు. ఇదే సమయంలో కామారెడ్డి కొత్త జిల్లా కాబట్టి ఆర్టిఐ చట్టం పైన ప్రజలకు మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న పాత కేసులను ఈరోజు ప్రత్యేక విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ విధులలో పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆర్టిఐ 2025 చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. చట్టం ఉద్దేశం ప్రకారం దరఖాస్తుదారు అడిగిన విధంగా నిర్ణీత 30 రోజుల సమయంలో పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని యధాతథంగా అందించాలని సూచించారు. సమాచారం ఇవ్వడానికి తిరస్కరిస్తే సరియైన కారణాన్ని చూపాలని తెలిపారు. ఆర్టిఐ చట్టం గురించి ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఏది అడిగితే అది అందించాలని, ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులకు చట్టం ననుసరించి చర్యలు తీసుకొని గరిష్టంగా 25 వేల రూపాయల వరకు ఫైన్ వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను ప్రదర్శించి వాటిలో ఆ కార్యాలయం ద్వారా అందించే సేవలు, అధికారులు, సిబ్బంది, వివరాలు, ఈ సేవలను ఎన్ని రోజులలో అందిస్తారు తదితర వివరాలను ప్రదర్శించాలని అన్నారు. ప్రపంచంలోనే ఏ మూలలో ఉన్న వారైనా కూడా సమాచారాన్ని సులభంగా తెలుసుకునేందుకు, ప్రపంచంలో అందరికీ అందుబాటులో ఉండేలా ఆయా శాఖల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎలాంటి కారణం లేకుండా ఏ ఆఫీస్ నుంచైనా ఏ రూపంలోనైనా సమాచారాన్ని కోరేహక్కు ప్రజలకు ఉందన్నారు. అన్ని కార్యాలయాల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని, ఏపీఐఓ ను నియమించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం పై ప్రతి ఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 220 కి పైగా ఆర్.టి.ఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం ఉద్యమాల ఫలితంగా ఏర్పడ్డది ఆర్.టి.ఐ చట్టం అని, ఆర్.టి.ఐ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పిఐఓలది మరియు ఏపీఐఓ లదేనని, చట్టం ప్రకారం నిర్వర్తించాల్సిన బాధ్యతలను పూర్తిగా తెలుసుకొని దరఖాస్తు దారు కోరిన సమాచారాన్ని స్పష్టంగా నిర్ణీత సమయంలో అందిస్తే దరఖాస్తుదారుకు అధికారుల పైన మరియు ఆర్.టి.ఐ చట్టం పైన గౌరవం పెరుగుతదని అన్నారు. ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ మోహ్సి నా పర్వీన్ మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం నూతన స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఏర్పాటు తర్వాత పెండింగ్లో ఉన్న 18 వేల కేసులలో 2300 పైగా కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పిఐఓ అధికారులు ఆర్టిఐ చట్టం అమలుపై లేవనెత్తిన సందేశాలకు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ దేశల భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం అమలై 20 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంగా ఈ సంవత్సరాలలో వచ్చిన కేసులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తు దారు తృప్తి పొందేలా నిర్ణీత సమయంలో సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి, పిఐఓ లు, ఏపీఐఓ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో ఎల్ఓసి అందజేసిన ..మాస శేఖర్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఈ రోజు ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు చిలుకానగర్ డివిజన్ కి చెందిన నానావత్ శారద ఆనరోగ్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రూ - 23,500/- ల ఎల్ ఓ సి లెటర్ ను వారి కుటుంబనికి అందజేసిన బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస, మాజీ అధ్యక్షులు చెర్యాల శ్రీనివాస్ అందజేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా శారద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు

## అంగన్వాడీల సమస్యలపై ధర్నాను విజయవంతం చేయాలి




సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్టు 12 హనుమకొండ జిల్లా పరకాల మండలంలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యయని వారి మీద పని భారాన్ని పెంచుతూ కనీస వేతనాన్ని ఇవ్వకుండా శ్రమను దోపిడీ చేస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగల రమేష్ అన్నారు. మంగళవారం పరకాల లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అంగన్వాడీల సమావేశం నిర్వహించారు సమావేశానికి ముఖ్యఅతిథిగాసిఐటియు జిల్లా కార్యదర్శి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వరాదని, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్టియు నుండి సిఐటియు లో చేరికఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టుకు చెందిన 200 మంది టీచర్స్ మరియు హెల్పర్స్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు యూనియన్లు మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సమక్షంలో చేరారు అంగన్వాడీల సమస్యల పరిష్కారం సిఐటియు ద్వారానే సాధ్యమని వారు అన్నారు ఐసిడిఎస్ పరిరక్షణ కోసం సిఐటియు గత 40 సంవత్సరాలుగా పోరాటం కృషి చేస్తుందని తెలిపారు.... ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు కంకణాల ప్రసన్న, జోష్ణ, అనిత, సునంద, మల్లికాంబ, మాధవి,శశిరేఖ, పూల, రాణి, రజిత,సంధ్య, రాజమ్మ, అనిత, రజిత, లతోపాటు టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



వలిగొండ ఆగస్టు 12 ప్రజా గొంతుక ప్రతినిధి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు బిజెపి అనుసరిస్తున్న విధానాలకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవరించడం..భారత రాజ్యాంగానికి ప్రమాదమని సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి.అన్నారు.. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ మహనీయుడు కల్పించిన ఓటు హక్కును ప్రజలకు లేకుండా బిహార్ లో.బిజెపి దానికి అనుకూలంగా ఎన్నికల కమిషన్ తొలగించడం దుర్మార్గమైన విషయమని అన్నారు భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగని రాజ్యంగ సంస్థలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకోవాలని కుట్రపూరితమైన ఆలోచనతో అధికారలను అస్తగతం చేసుకునేందుకుచేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఓట్లను తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు బిజెపి విధానాలను ప్రజాస్వామికవాదులు మేధావులు విద్యార్థులు ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు ఈ కార్యక్రమంలో మెరుగు వెంకటేశం దుబ్బ లింగం గర్దాసు నరసింహ నాన్న చర్ల రమేష్ కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య శీలం ఇందిరా దుబ్బలత యాదగిరి స్వామి రవి యాదయ్య తదితరులు పాల్గొన్నారు




## పాఠశాలలో కిచెన్ గార్డన్..

విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో మంచి పోషకాలు అందించటం కోసం. వివిధ రకాల కూరగాయ మొక్కలను నాటడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డన్ ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడానికి వివిధ రకాల కూరగాయల మొక్కలను నాటడం జరిగిందని అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో మంచి పోషకాలు అందించటం కోసం మా పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు,దస్తయ్య,స్కవెంజర్ బాలయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కొలుగూరి సుమంత్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్ పుట్టినరోజు వేడుకల్లోపాల్గొన్న నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావుబ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యా గమ్ శివాజీ మండల కార్యదర్శి అమ్మ రోహిత్ మండల యూత్ నాయకులుకొరకల ప్రశాంత్ నారాయణ దాసరి ప్రసాద్మంచాల రాజేందర్ జన్ను నితిన్ తదితరులు పాల్గొన్నారు








# గంజాయి కి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 12 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లాలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ముందు అఖిల భారత విద్యార్థి సమైక్య జెండా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జెండా ఆవిష్కరణ చేసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులకు స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ 1936 ఆగస్టు 12 న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో బెనారస్ లో ఏఐఎస్ఎఫ్ ఏర్పాడి నేటికి 90 ఏళ్ళు అయింది చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని నినదించి స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనీ తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమంలో పాల్గొని పోరాడిన చరిత గల భారత దేశ మొట్ట మొదటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని 90వ వసంతం ల్లోకి అడుగుపెడుతుందని. ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులు తమ హక్కుగా చేర్చుకొని విద్య వ్యతిరేక పోరాటాలు చేయాలని పిలుపు ఇచ్చారు. ఒకవైపు ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చి విద్యను నిర్లక్ష్యం చేస్తుంటే మరో వైపు విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్న అధికార యంత్రాంగం దాన్ని నియంత్రణ చేయడం లో విఫలము అవుతుంది ఇది కొంత మంది విద్యార్థుల పై తీవ్రంగా ప్రభావం పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని భవిష్యత్తు సమర శిల పోరాటాలకు విద్యార్థులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వెన్న మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలీక్ ఉపాధ్యక్షులు మంద రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య భరత్ రాథోడ్ వేణు సంజయ్ రేవంత్ సాయి హర్ష నిఖిల్ మణి దీప్ సోహైల్ సాహిబ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# హుస్సేన్ నాయక్ ను కలిసిన టిజి ఆర్టిసి ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట టీజి ఆర్టిసి,ఎస్సి,ఎస్టి ,ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని హైదరాబాద్లోని దిల్ కుస్ గెస్ట్ హౌస్ లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీల సమస్యలపై వినతిపత్రం ఇచ్చి ఆ సమస్యలపై రివ్యూ మీటింగు కోరడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ మీయొక్క సమస్యలను అతి త్వరలో రివ్యూ చేసి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం తిరుపతి (కరీంనగర్ జోనల్ కన్వీనర్), బి బి సింగ్ (సికింద్రాబాద్ రీజినల్ సెక్రెటరీ) ,సూర్య నాయక్ , నరేందర్ , భాగ్య నాయక్ , కొమురయ్య , రాజారపు ప్రసాద్ , తదితరులు పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాజయ్య నాయక్ మాట్లాడుతూ , టీజీ ఆర్టీసీలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు విధి నిర్వహణలో ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.




# పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి బ్లూటూత్ స్పీకర్ అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మండలంలోని సింగారం గ్రామ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం శేఖర్ యాదవ్ తెలిపారు. గత సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగారం పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న శేఖర్, పాఠశాల హెచ్ఎం శివ మరియు గ్రామ ప్రజలతో సమస్యలపై చర్చించారు. అందులో అత్యవసరంగా బ్లూటూత్ స్పీకర్ అవసరమని గుర్తించి, అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి అయిన శేఖర్, వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుతూ మంగళవారం గ్రామ ప్రజల సమక్షంలో పాఠశాల యాజమాన్యానికి బ్లూటూత్ స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు శేఖర్‌ను అభినందించారు. తరువాత మాట్లాడుతూ, రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అన్ని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని శేఖర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివ, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రహిత సమాజముగా ప్రతిమ ఫౌండేషన్ వికాస తరంగిణి వారి ఆరోగ్య సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ఆరెపల్లి హనంకొండ, వరంగల్ జిల్లా, ప్రతిమ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ హాస్పటల్ నందు వికాస తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రాధాకృష్ణ వారి కార్యవర్గ బృందం వివిధ శాఖల కార్యకర్తల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్బంగా మెగా క్యాంపును ప్రారంభించడానికి మన జగధాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ స్వామి వారు స్వయంగా హాజరై వ్యాధి గ్రస్తులైన వారికి మొదటి సంతకం చేసి ఘనంగా ప్రారంబం చేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ప్రజలు సమాజంలో కలుషితమైన వాతావరణం పరిస్థితి దృష్ట్యా ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని వ్యాధులు మనకి తెలియకనే శరీరంలో ఉంటాయాని అవి గొంతు కావొచ్చు, గర్భాషయం, దీర్ఘ తలనొప్పి, డెంటల్ కావొచ్చు, నోటి క్యాన్సర్, గైనిక్, రొమ్ము, బ్రెయిన్, నోటి క్యాన్సార్, కీల్ల నొప్పులు, నరాల బలహీనత బోన్ క్యాన్సర్ ఇత్యాధి వ్యాదులు మొధటి దశలోనే గుర్తించి ఇట్టి ఉచిత సేవ ప్రతిమ ఇన్స్టిట్యూట్ మరియు వికాస తరంగిణి సంయుక్త ముగా నిర్వహించడం వరంగల్ జిల్లాకే గమనార్హం అని ఇట్టి ఔషాధ చికిత్స వినియోగం చేసుకోవాలని, ఒక వేల క్యాన్సర్ అని నిర్ధారణ ఐతే చికిత్స ఛేయడానికి ప్రతిమ హాస్పటల్ ముందుకు వచ్చిందని వారి యజమాన్యానికి డాక్టర్స్ బృందానికి మంగళాశాషనాలు తెలిపారు ఇంతటి వర్షాలు ప్రతి కూల వాతావరణం వున్నా వయస్సు పైబడిన వికాస తరంగిణి మహిళలు సభ్యులు కార్యకర్తలు కో ఆర్డినేటర్స్ అందరికి మంగళశాషనాలు చెప్పారు, వరంగల్ లో క్యాన్సర్ ముక్త లేని జిల్లా గా చెయ్యాలని చెప్పారు కార్యక్రమ ప్రారంభంలో మొధట హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ అవినాష్ , మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ తెలంగాణ లోనే మొట్టమొదటి ట్రిపుల్ ఎఫ్ టెక్నాలజీ, మూడు వందల పడకలు,క్యాన్సర్ డయాగ్నిక్, గ్రాస్ట్రో ఎంటరాలజీ, డయాలసిస్, ఐసీసీయు ఎమర్జెన్సీ 24 గంటలు సేవలకై మా ఇన్స్టిట్యూట్ ముందుకు వస్తుందని ఇట్టి సేవ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు, వికాస తరంగిణి అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క వికాస తరంగిణి కార్య కర్త, ఆచార్య సేవగా, ఆచార్యులవారు ఆనందించే విధముగా, ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఒక్క సంవత్సరం వరుసగా గ్రామ గ్రామాల్లోకి ఇంటింట ప్రజల్లోకి వెల్లి ప్రచారం చెయ్యాలని ఈ క్యాంపు యొక్క వివరాలను అన్ని కరపత్ర పాంప్లెంట్ ద్వారా రోగాల సమాచారంకార్యకర్తలు ప్రచారం చెసి వ్యాధిగ్రాస్త బాధితులను గుర్తించి వారి పేరు రిజిస్ట్రేషన్ చికిత్స తీసుకుని రావాలని సహకరించాలని చెప్పారు చివరగా వచ్చిన అన్ని వివిధ శాఖలకు స్వామి వారు మంగళషాశనాలు తెలిపారు ఆనంతరం కార్యక్రమం ముగిసింది



# ఘనంగా ముగిసిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు..!

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో షేరెల్లి వీధిలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 354 శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా స్వామివారికి పంచామృతాభిషేకాలు అర్చనలు హస్తోదకం రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచారణ కర్త ప్రభాకర్ రావు, అర్చకులు,భక్తులు మరియు విలేఖర్లకు సన్మానం మంగళవారం రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు ముగిసిన సంధర్భంగా విలేకరులకు ఆలయ పూజారులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు ముకుంద రావు, ఆరగిద్దచారి, బలరాముడు, వెంకటేష్లు ఉన్నారు.

# రైతు బీమా దరఖాస్తుకు ఈ ఒక్కరోజే ఛాన్స్ మండల వ్యవసాయ శాఖ అధికారి బి,రామకృష్ణ

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:12::జూన్ 5, 2025 లోపు, కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతుల నుండి రైతు బీమా దరఖాస్తునకు సంబంధిత ఫాములను మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో రైతు వేదికలో, వ్యవసాయ శాఖ అధికారులు స్వీకరించడం జరిగింది. రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి ఈ ఒక్క రోజే చివరి రోజు అని,



తప్పనిసరిగా రైతులు 1)దరఖాస్తు ఫారం, 2)రైతు ఆధార్ కార్డు, 3)నామిని ఆధార్ కార్డు, 4)పట్టాదారు పాస్ పుస్తకం, తో జతపరిచి మీకు సమీపంలో ఉన్న రైతు వేదికలో, వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.ఈ.ఓ లకు అప్లికేషన్లు సమర్పించాలి. అదేవిధంగా ఇంతకుముందు రైతు భీమాకు దరఖాస్తు చేసుకున్నవారు మళ్ళీ దరఖాస్తు చేయడానికి అనర్హులుగా, మండల వ్యవసాయ శాఖ అధికారి బి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు,అనుష,కల్పన, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ లో చాయ్ మెలోడీస్ ప్రారంభించిన భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి చింతల్ లో గుప్తా నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మెలోడీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి చాయ్ మెలోడీస్ టీ పాయింట్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, సోమరాజు, పాపయ్య, నాగదీప్ గౌడ్, అర్జున్ ముదిరాజ్, మహేష్, తేజ, అర్జున్,శివ తదితరులు పాల్గొన్నారు.



# కందుకూరులో ఘనంగా తిరంగా ర్యాలీ జై జవాన్ నినాదాలతో విద్యార్థుల దేశభక్తి ఉత్సాహం

మహేందర్,బీజీవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకమ్మర్గం కందుకూరు మండల కేంద్రంలో బీజేవైఎం యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్,బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది.మండలంలోని అన్ని పాఠశాలలు,కళాశాలల విద్యార్థులు జాతీయ పతకాలను పట్టుకుని జై జవాన్ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై,దేశం కోసం త్యాగాలు చేసిన సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని,ప్రతి ఇంటి నుండి ఒక సైనికుడు తయారు కావాలని పిలుపునిచ్చారు.అపరేషన్ సింధూర్ లో మన సైనికుల వీరత్వం ప్రపంచవ్యాప్తంగా భారతదేశ శక్తి సామర్థ్యాలను చాటిందని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అనేగౌని అశోక్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంద పాండు,ఎంపీటీసీ బక్క మల్లేష్,సుధాకర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,ఢిల్లీ అనిల్,తాళ్ల నరేందర్,అరుణ్,రవీందర్,శ్రీశైలం,లెక్చరర్లు రఘురాం రెడ్డి,జోనేష్,సంతోష్,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



# కుంట,చెరువులను తలపిస్తున్న మల్దకల్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల...

– కళాశాలలోని ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిం చాలని....–వెంటనే జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని నీరు కళాశాలలోకి చేరుకొని విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.విషపురుగులు వచ్చే అవకాశం ఉన్నదికళాశాలలోబాత్రూమ్ ,వాటర్ సమస్యలు ఉన్నాయి, ఈ విషయంపైమల్దకల్ మండల ఎమ్మార్వో గారికి , మండల ఎంపీడీవో గారికి జార్జి రెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో వినతి పత్రం అందచేతనేడు మల్దకల్ మండల కేంద్రము లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బైట ఉన్న మురుగు నీరు కలశాల లోకి ప్రవేశించి విద్యార్థులు అనేక వ్యాధుల భారిన పడే అవకాశం ఉన్నది కావున మండల అధికారులు ఒకసారి కళాశాలను సందర్శించి అక్కడ వంటి సమస్యల పై దృష్టిపెట్టి వెంటనే సమస్యలు పరిష్కారం చేయలని జార్జిరెడ్డి పిడిఎస్యు విద్యార్థి సంఘం విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 13 ఆగస్టు 2025

# ఉచితాల మత్తు తెలంగాణ పని తత్వాన్ని మింగేస్తోంది

ఇతర రాష్ట్రాలవారు మన పొలాలు సొంతం చేసుకుంటే%ొా% మనవాళ్లు పొలాలు కోల్పోతున్నారుఒక తెలంగాణ యువత మేలుకో ు మన పనిని మనం చేసుకుందాం:ఈ పద్మారావు కాపు. (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12) సర్కారు పథకాలు,ఉచిత సాయాలు ప్రజల్లో పని తత్వాన్ని తగ్గిస్తున్నాయన్నది వాస్తవం.రేషన్,వైద్యం,పింఛన్,ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత గ్యాస్,పెట్టుబడి సాయం,యువకులకు డబ్బు వంటి పథకాలతో చాలామంది కష్టపడి పనిచేయాలన్న మనస్తత్వాన్ని తెలంగాణ ప్రజలు కోల్పోతున్నారు.నెల తిరిగే సరికి రేషన్,రోగమొస్తే ఫ్రీ వైద్యం,స్కీం డబ్బులు ు ఇవన్నీ లభిస్తుండటంతో పనికోసం వెతికే ఉత్సాహం మాయమవుతోంది.పెట్టుబడి సాయం అందుతుండటంతో శ్రమ అవసరం లేదన్న భావన పెరిగింది.సర్కారు ఇస్తోంది కదా అన్న ధోరణి అలవాటైపోయింది.పైసా ఆమాన లేకపోయినా రుబాబుకు మాత్రం తగ్గడం లేదు.పని అడిగితే ు ఏం పని? ఎక్కడ? ఎంత దూరం? మద్యం తాపుతావా బిరియాని తినిపిస్తావా అని వాదనలు చెబుతున్నారు.ఉదయం లేచి పనికెళ్లడం కంటే రోడ్లపై తిరుగుతూ గడిపేస్తున్నారు.ఈ అలవాటు యువతలోనూ,పెద్దల్లోనూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ఉదయం లేస్తూనే మందు, చందు అంటూ రోజును గడిపేస్తూ,తర్వాతి తరానికి నరకాన్ని మిగులుస్తున్నారు.తెలంగాణలో పనికి ఇతర రాష్ట్రాల వారు వచ్చి సంపాదించి పొలాలు కొనేస్తున్నారు.కానీ మన ప్రజలు ఉన్న పొలాలు అమ్ముకుంటున్నారు.మార్వాడీలు వ్యాపారాలు, నేపాలీలు ఫాస్ట్ ఫుడ్, ఆంధ్ర నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బీహార్ రైతు కూలీలు ు అందరూ తెలంగాణ ఖజానా ఖాళీ చేస్తున్నారు.మన ప్రజలు మాత్రం తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులు అమ్మేసి ప్రస్తుత కాలాన్ని గడుపుతున్నారు.పిల్లల భవిష్యత్తు,వృద్ధాప్యంలో పరిస్థితి గురించి ఆలోచన లేదు.ఈ పరిస్థితి కొనసాగితే,తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో కూలీలుగానే మిగిలిపోతారు.ఈ పద్మారావు ఎల్కటి:మన తెలంగాణ ప్రజలు కొన్ని అనవసర వ్యసనాల బారిన పడి,పని అనే విషయాన్ని మర్చిపోయి,తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తుల మీద ఆధారపడి విలాసమైన జీవితం గడుపుతున్నారు.ఉదాహరణకు:-మా కోళ్ల పడకల్ గ్రామంలోని కిరాణా షాపులు అమ్ముతూ బతకడానికి కష్టపడుతున్న వాళ్లు ఉన్నారు.కానీ ఎక్కడినుండో వచ్చిన మార్వాడీలు మా షాపులను కిరాయికి తీసుకొని,కిరాయి ఇళ్లలో ఉండి,కేవలం 5%-%6 ఏళ్లలోనే ఇల్లు,స్థలాలు కొనుగోలు చేసి,తమ సొంత షాపులు పెట్టుకొని ఈరోజు దర్జాగా బతుకుతున్నారు.బంగారం షాపులు ఉన్నవాళ్లు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు.మార్వాడీలు సొంత బంగారం షాపులు పెట్టుకొని ముందుకు వెళ్తున్నారు,కానీ మన వాళ్లు మాత్రం తమను తాము తప్పుపట్టుకోవడం లేదు.ఎవరెమ్మడి పోతే మనకి పూట గడుస్తుంది అనే ఆలోచనలో మునిగిపోతున్నారు.భవిష్యత్తులో నా,పిల్లల పరిస్థితి ఏమవుతుందో మాత్రం ఎవరూ ఆలోచించడం లేదు.








# ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రంలోనే నిర్వహించాలి.

విద్యా బోధన బాధ్యతను అంగన్ వాడి కేంద్రాలకే అప్పగించాలి. ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అంగన్వాడి టీచర్లు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 12: మెదక్ జిల్లా. శివంపేట మండలం కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ, పోటీ స్కూల్ విద్యను తీసుకొచ్చి అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేస్తుందని, అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ పోస్టులను భర్తీ చేయాలని, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ లాంటి అదనపు పనులు అంగన్వాడీలతో చేయించకూడదని, విద్య వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల చిన్న పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలలో పోషకాహార లోపాన్ని నివారించడంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కీలక పాత్ర పోషిస్తురన్నారు. ఈ వ్యవస్థ ఏర్పడినప్పటి 40 సంవత్సరాలు నుంచి ఐసిడిఎస్ విధులే కాకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక రకాల సంక్షేమ పథకాల అమలులో, ఎన్నికల నిర్వహణ లాంటి అనేక పనులు సమర్థవంతంగా అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ నిర్వహిస్తురన్నారు. ఐసిడిఎస్ పనులే కాకుండా, ఇతర శాఖల బిఎల్వో లాంటి ఐసిడిఎస్ కు సంబంధంలేని పనులు నిర్వహించడం వలన ఐసిడిఎస్ పనుల నిర్వహణలో అనేక ఇబ్బందులు వస్తున్నప్పటికీ అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లు తమ విధులు నిర్వహిస్తున్నారు.ఇన్ని పనులు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ఎత్తేసే యోచనలో ఉందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రైమరీ పిఎంశ్రీ ,పథకం పేరుతో ప్రత్యేక వాలంటీర్లను నియమించి అదనపు కేంద్రాలను నిర్వహించాలనుకోవడం చూస్తే అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడంలో భాగమేనన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను కాపాడుకోకుండా, కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెచ్చే నూతన పిఎం శ్రీ ప్రైమరీ విద్య విధాన పథకానికి మద్దతునిస్తుందని దుయ్యబట్టారు. ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ నూతన విద్యా విధానాన్ని దేశంలో అమలు చేస్తే అంగన్వాడీ కేంద్రాలు కనుమరుగయ్యే అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలలో చేరువయ్యే అవకాశం ఉండదని అసహనం వ్యక్తం చేశారు. ఈ పద్ధతి వల్ల ప్రజలు పోషకాహార లోపంతో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నూతన ఫ్రీ ప్రైమరీ పియంశ్రీ పోటీ స్కూళ్లను తెలంగాణ రాష్ట్రంలో 200 సెంటర్లు మెదక్ జిల్లాలో 28 సెంటర్లు ఎంపిక చేసుకొని ప్రయోగాత్మకంగా ప్రభుత్వం అమలు మొదలుపెట్టిందన్నారు. ఐసిడిఎస్ లోనే అంగన్వాడి సెంటర్లను నిర్వహించాలన్నారు. ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ విద్యా విధానాన్ని బాధ్యతను కూడా అంగన్వాడి కేంద్రాలకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఐసిడియస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులు అంగన్వాడీలతో చేయించకూడదన్నారు. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ కు చెల్లించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు నష్టం కలిగించే నూతన ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యా విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే అంగన్వాడి కేంద్రాలకే ఫ్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అప్పగించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి ,నవీన హెల్పర్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట దొంతి మాధవ రెడ్డి లింగగిరి గ్రామం నుండి జిల్లి వరకు నర్సంపేట కి కనెక్ట్ అయ్యే రోడ్డు విశాలంగా డబల్ రోడ్డు వేయడం జరిగింది ఇందుకుగాను మాధవ రెడ్డి చిత్రపటానికి మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ , మాజీ సర్పంచ్ %6% ఎంపీటీసీ మాదారపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్, బొమ్మనాపెల్లి గణేష్,మాజీ ఎంపీటీసీ బూడిద వెంకటేశ్వర్లు, గ్రామ సీనియర్ నాయకులు మంద సోమయ్య , చీకటి పెద్ద రాజు సీనియర్ నాయకుడు సప్పిడి సాగర్ మాజీ వార్డ్ నెంబర్ తాడేం ప్రభాకర్ , బురుగు సుధాకర్ , ఉడుగుల యాకంతం, సప్పిడి నరేష్ కుక్కల అశోక్ పులి అశోక్, బూడిద చిన్న వెంకన్న, పులి ప్రణయ్ , పసునూరి ప్రణయ్ కుక్కల కుమార్, కడగండ్ల అశోక్ కూరపాటి సదయ్య రాకం సురేందర్ మాదారపు రఘు, మాదారపు ఎనోష్, కట్కూరి సాయిలు, డబ్బా వెంకన్న, తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్ లు కూడా పంపిణీ చేశారు



# దొంగ ఓట్లు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుందని ఇది దేశ సమగ్రతకు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.దొంగ ఓట్ల నమోదుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు ఆన్లైన్లో దొంగ ఓట్ల నమోదుకు వ్యతిరేకంగా నిర్వహించిన ఓటింగ్ లో పాల్గొని దొంగ ఓట్ల నమోదునుకు ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది రాజకీయ పోరు కాదని రాజ్యాంగాన్ని కాపాడే పోరు అని అన్నారు.పార్లమెంటులో సాక్ష్యాధారాలతో సహా ఓట్ల చోరీపై మాట్లాడితే ఎన్నికల కమిషన్ మోడీ ఆదేశాలతో కుట్రపూరితంగా నోటీసులు జారీచేసి అరెస్టు చేయడం తగదన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై విపక్షాలు పోరాటం చేస్తున్నాయని అన్నారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న నినాదం పై తాము పోరాడుతున్నామని అన్నారు.రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ జవాబు ఇవ్వకుండా నోటీసులు జారీ చేసి అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు,






# ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) : షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్ : ఆగస్టు:12 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణ కేంద్రంలో"శ్రీలక్ష్మీ నరసింహ గార్డెన్స్"నందు రెవెన్యూ అధికారులు నిర్వహించినటువంటి"ప్రజాపాలనలో ప్రగతి బాట"లో భాగంగా నూతన రేషన్ కార్డులను(ఆహార భద్రత పత్రాలను) అందజేసి,రైతులతో కలిసి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించి,వారితో పాటు కూర్చొని మధ్యాహ్న భోజనాలు చేసిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తలాటి వరమ్మ,మృతికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నేతలు

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత మాతృమూర్తి తలాటి వరమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.వారి పార్థివ దేహానికి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,పిట్ల హరినాథ్ రెడ్డి,శ్రీల్ల మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్,బొడ్డు పల్లి మహేందర్,శ్రీరాం స్వామి గౌడ్,కృష్ణ రెడ్డి,కళ్యాణ్ యాదవ్,శేశి యాదవ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయం..

ప్రధాన జిల్లా జడ్జి యం.నాగరాజు (నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:12నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ప్రధాన జిల్లా జడ్జి యం.నాగరాజు అన్నారు. మంగళవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా న్యాయవాదులకు, న్యాయశాఖ ఉద్యోగులకు, న్యాయవాద గుమస్తాలకు జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం బిజీగా ఉండే న్యాయవాదులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి దుర్గాప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కార్యదర్శి మంద నగేష్, క్రీడాల కార్యదర్శి జి యస్ యన్ ప్రసాద్, ఇంచార్జిలు గుండ్ల అంజి రెడ్డి, జనిగల రాములు, న్యాయవాదులు,న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు





# హిందూ గుడులు,ఇళ్లు కూల్చి చెరువులో కాలేజీకి కాపాడుతున్న కాంగ్రెస్.

సరూర్నగర్ చెరువులో పేద విద్యార్థులకు స్కూల్ నిర్మిస్తానని సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ.... ఖాన్ లక్ష్మీ గ్రీను పూసుడే ఈ కాంగ్రెస్ వాళ్ల పని అని, ఒవైసీ బ్రదర్స్ చెరువుని కబ్జా చేసి కట్టిన కాలేజీని కూల్చకుండా మన హిందువుల ఇళ్లు, హిందూ గుడులు మాత్రం కూలగొడతారని ఆరోపించిన సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, భట్టి విక్రమార్క స్ఫూర్తితో సరూర్నగర్ చెరువులో పేద విద్యార్థుల కోసం స్కూల్ నిర్మించడం ఖాయమని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలి

2021లో కనీస వేతనాలు పెంచుతూ జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలి వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులను పరిగణంలోకి తీసుకోవాలి కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నాకలెక్టర్ ఏవో కు వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నాయకులు ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ పెరిగిన ధరలకు




అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనాల సలహామండలి సిఫార్సులు అమలు చేయాలని, 2021లో జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలని, వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు..ఈరోజు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ ఏవో గారికి సిఐటియు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బాబాయ్ అరుణ్ కుమార్ సిద్దేశ్వరి లలిత సరోజ అనిత తదితరులు పాల్గొన్నారు

# శాశ్వత పరిష్కారం డ్రైనేజీ నిర్మించాలి

మాజీ కౌన్సిలర్ తిరుమల సదానందం ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట మార్క్స్ కాలనీ వాసులు స్థానిక మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి తెలియజేయడంతో..వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ కి మరియు సానిటేషన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కి తెలియజేయడంతో వారు రావడంమున్సిపల్ సిబ్బంది చేత..జెసిబి సహాయంతో అడ్డుగా ఉన్న పైపులను తొలగించి..వర్షపు నీరు పోయే విధంగా చేసినారు..నిరంతరం పైభాగం నుండి వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండడంతో మార్క్ కాలనీలో దోమల బెడద ఎక్కువయ్యి ...ఇద్దరి పిల్లలకు డెంగ్యూ జ్వరం రాగా...వారి ఇంటి చుట్టూ మరియు పరిసర ప్రాంతాల్లో దోమల మందు కొట్టించడం జరిగింది ..కావున మున్సిపల్ అధికారులు వర్షాకాలం కారణంగా దోమల నివారణకై ప్రతి 10 రోజులకోసారి దోమల మందు మరియు మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది..సోషల్ వెల్ఫేర్ స్కూల్ వెనుక భాగాన ఉన్న మట్టి రోడ్డుపైన వర్షపు నీరు తొలగించడానికి జెసిబి అవసరం ఉన్నది .. అవును జెసిబి సహాయంతో మీరు తొలగించాలని అధికారులకు తెలియజేయడం జరిగింది..గత కొన్ని సంవత్సరాలుగా భారీ వర్షాలు పడినప్పుడు మార్క్స్ కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు..దయచేసి మున్సిపల్ లో ఏదైనా శాశ్వత పరిష్కారం కోసమై డ్రైనేజీ నిర్మించి..వారికి ఈ బాధ నుండి విముక్తి కలగచేయాలని కోరుతున్నాను..




# కామారెడ్డి సంక్షేమ కార్యాలయాన్ని. తనిఖీ. చేసిన రీజినల్ డైరెక్టర్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ రాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము కలెక్టరేట్ కామారెడ్డి నీ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా శాఖలోని వివిధ శాఖలను సందర్శించి శాఖ పనితీరును అమలు చేయుచున్న పథకాలను పై సమీక్ష నిర్వహించారు కామారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ఆధ్వర్యంలో లోని ఐదు సిడిపిఓ ప్రాజెక్టుల అధికారులతో మాట్లాడి వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకున్నారు వారికి తగు సూచనలు చేయడం జరిగిందికామారెడ్డి నందుగల డ్రైవర్స్ కాలనీ వన్ అంగన్వాడీ కేంద్రాన్ని మరియు రాజీవ్ నగర్ అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది తదుపరి సఖి కేంద్రం( వన్ స్టాప్ సెంటర్) ను సందర్శించి సఖి కేంద్ర నిర్వాణకై సిబ్బందితో సమీక్ష జరిపినారు సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగిందిమరియు నూతనంగా నిర్మించుచున్న సఖి భవన నిర్మాణం పనితీరును పరిశీలించినారుచివరగా ప్రభుత్వ బాలికల వసతి గృహమును సందర్శించినారు చిల్డ్రన్ హోమ్ లోని బాలికలతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు బాలికలకు భోజన వసతి ఆరోగ్య సదుపాయాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూపరిండెంట్ గారిని ఆదేశించినారు ఈ సందర్భంగా ఆర్జెడి ఝాన్సీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరు సంతృప్తిగా ఉందని తెలపడం జరిగింది.



# భారీ వర్షాల కారణంగా.. నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. సమతా ప్రకాష్

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ నేడు, రేపు భారీ వర్షాలు.. 13 నుంచి అతి భారీ వానలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 :) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ....హైదరాబాద్ వాతావరణశాఖ మరోసారి రెయిన్ అలర్ట్ జారీ చేసింది.దక్షిణ కోస్తాంధ్ర తీరం వద్ద ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, సోమ, మంగళ వారాల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, జనగామ, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురవనున్నాయి.అంతేకాక, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో, ఆగస్టు 13 నుంచి 16 వరకు రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, మెదక్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలు వర్ష ప్రభావానికి లోనవనున్నాయి. నిన్న ఆదివారం నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో అత్యధికంగా 11.05 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 8.93 సెంటీమీటర్లు, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 7.28 సెంటీమీటర్లు, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.70 సెంటీమీటర్ల వర్షం కురిసింది.గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షానికి రహదారులు జలమయమై, ట్రాఫిక్ స్తంభించిపోయింది. పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..



# రాత్రి కురిసిన భారీ వర్షానికి వట్టి వాగు ప్రవాహానికి రాకపోకలు బంద్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఏలుగూరు చెరువు నుండి, నెక్కొండ మీదుగా మానుకోట జిల్లా పెనుగొండ గ్రామం లో కలుస్తూ, అటు నుండి పాకాల చెరువు అలుగు పకాల ఏరుగా మారి, పెనుగొండ గ్రామంలో రెండు కలుస్తాయి , రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా నెక్కొండలో పలు రహదారులకు రాకపోకలకు అంతరాయం కలిగింది చంద్రుగొండ నెక్కొండ, పెద్ద కోర్పోల్ నెక్కొండ, సూరిపల్లి నెక్కొండ , వరద ప్రవాహంతో మండలంలోని పలు రహదారులు జలదిబ్బందములో మునిగాయి, బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా రానున్న నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నెక్కొండ ఎమ్మార్వో ఎస్సై మహేందర్ పలు ప్రాంతాలు పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు భారీ వర్షం కారణంగా మండలంలోని అన్ని చెరువులు కుంటలు అలుగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి , ఇప్పటివరకు కొన్ని చెరువులు మాత్రమే నిండడం ఇంకా కొన్ని చెరువులకు పూర్తిస్థాయిలో నీళ్లు రాకపోవడంతో రైతులలో కొంత నిరుత్సాహం ఉన్నది రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇంకా కొన్ని వరి నాట్లు మిగలడంతో ఇప్పుడు పడ్డ భారీ వర్షంతో వారం రోజులలో పూర్తి స్థాయిలో నాట్లు పడతాయని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు







# సనాతన ధర్మం హిందూ దేవాలయాల జోలికొస్తే ఊరుకోం

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి( ప్రజా గొంతుక మహేశ్వరం ప్రతినిధి ఆగష్టు 12:) రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల కేంద్రంలో.. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...సనాతన హిందూ ధర్మం జోలికొస్తే ఊరుకునే ప్రసక్తి లేదని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి గుడి పరిరక్షణ కోసం ఈరోజు సామూహిక లలితాసహస్రనామ పారాయణం మరియు కుంకుమార్చన కార్యక్రమానికి పాల్గొనాడనికి వెళ్తున్న మా హిందూ బంధువులందరినీ ముందస్తు అరెస్టులు సరికాదని హెచ్చరిస్తున్నాం,బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ వివరిస్తుందని స్వచ్ఛందంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలనుకుని మమ్మల్ని దౌర్జన్యంగా అరెస్టులు చేయడం సరికాదని రాబోయే కాలంలో మీకు పుట్టగతులు కూడా ఉండయని హెచ్చరిస్తున్నాం.



# సివిల్ జడ్జ్ కోర్టు వద్ద స్లాబ్ పెచ్చులు ఊడితప్పిన పెను ప్రమాదం

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:12 సివిల్ జడ్జ కోర్టు వద్ద స్లాబ్ పెచ్చులు ఊడితప్పిన పెను ప్రమాదంభయం గుప్పెట్లో న్యాయవాదులు.రోజుకురుస్తున్న వర్షాల కారణం గా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వద్ద స్లాబ్ పేచ్చులు ఊడి పడ్డాయిపెచ్చులు ఊడి పడినప్పుడు ప్రమాదవశాత్తు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందిప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న అడ్వకేట్లుఏ క్షణాన ఏమవుతుందో అని భయం గుప్పెట్లో ఉన్నామంటూ న్యాయవాదుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 13 ఆగస్టు 2025

### ఎస్. జి. హెచ్. రుణాల సద్వినియోగం
## సదస్సు ముగ్గురు మహిళలు ఎంపిక



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగిన %యాల+% మహిళతో న్యూ ఢిల్లీ లో నిర్వహించే కార్యక్రమానికి ఎంపికైన మహిళలను అభినందించిన జిల్లా కలెక్టర్ గారు. రాష్ట్రం నుండి మొత్తం 5 గురు ఎంపిక కాగా కామారెడ్డి జిల్లా నుండి 3 గురు మహిళలు ఎంపిక కావడం విశేషం. వీరిని జిల్లా కలెక్టర్ అభినందించారు

## ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యుల అరెస్టు అప్రజాస్వామికం

ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సిగ్గుచేటు ఓట్ల చోరీపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలను వెల్లడించాలి జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులపై ఎన్డీఏ సర్కార్ వ్యవహరించిన తీరును జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తప్పుపట్టారు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబాల రాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున కర్గే పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ తో పాటు విపక్ష పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు ఓట్ల గల్లంతుపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలు చెప్పాలని ప్రజల పక్షాన నిలబడడానికి ర్యాలీ నిర్వహిస్తే పోలీస్ బలగాలతో అడ్డుకోవడం అన్యాయం అన్నారు



ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం నిజంగా సిగ్గుచేటన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారత్ లో ఓటే ప్రధాన ఆయుధం అన్నారు అలాంటి ఓటును ధన దాహంతో కేంద్రంతో కుమ్మక్కైన ఎలక్షన్ కమిషన్ కర్ణాటకలోని ఓ పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లను బీహార్ రాష్ట్రంలో 58 వేల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు అధికారం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతటి దిగజారుడు రాజకీయాలైన చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు కేంద్రం ఒత్తిళ్లకు తలొగ్గి ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదని అంబాల రాజు హితవు పలికారు ఈ ఓట్ల చోరీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు సైతం భాగస్వామ్యులు కావాలనుకుంటే 9650003420 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని అంబాల రాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేనా రమేష్ కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామిడి సూర్యతేజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తోటి కార్మకుల మధ్య దౌపాటి మల్లేష్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజక వర్గం హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్, ఇడపాక వీరస్వామి,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అల్వాల రమేష్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మిత్రబృందం అందరూ కలిసిదౌపాటి మల్లేష్ జన్మదిన వేడుకలను తోటి కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... గత15 సంవత్సరాలగా కార్మిక సంఘం నాయకునిగా రాణిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలతో కార్మికుల ఐక్యతకు ఎంతగానో కృషి చేస్తూ తోటి కార్మికులకు ఎలాంటి ఆపద సమయంలో అయినా అండగా నిలుస్తూ కార్మికుల సంక్షేమానికి నిరంతరం తన వంతు కృషి చేస్తూ ఎలాంటి కల్మషం లేకుండా ప్రజా సమస్యలపై పోరాడుతూ తన కర్తవ్యంగా వృతిని కాపాడుకుంటూ నిక్కసు నిజాయితీగా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పేరుపొందిన దౌపాటి మల్లేష్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్లు మైలపాక అంజి, అందే మల్లేష్, కోశాధికారి ముత్తయ్య, చిరంజీవి, చెవిటి వెంకన్న, ఏ మల్లయ్య, బందెల రవి, గాలి చంద్రమౌళి, తిరుమలయ్య, ఆది, దేవా లు తదితరులు పాల్గొన్నారు.





## తాలిపేరు పూడిక పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :మండలంలోని వీరభద్రారం, నడికుడి, సుబ్బారావు పేట, గ్రామాలలో తాలిపేరు కాలువలో తూటికడలు, గుర్రపు డెక్క మొక్కలు, పూడిక పనులను మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇరిగేషన్ అధికారులను ఆదేశిస్తూ పూడిక పనులను సత్వరమే పూర్తి చేసి, రైతులకు నీరు అందించాలన్నారు. పూడిక పనులకు బడ్జెట్ సరిపడకపోతే జిల్లా మంత్రివర్యులతో మాట్లాడి నిధులు తీసుకొస్తానని ఆయన అన్నారు. కాలువ పూడిక పనులు పరిశీలించి వస్తుండగా రైతులు పొలాలలో వరి నాట్లు వేస్తుండగా నాటు వేసే కూలీలతో పాటు ఆయన కూడా వరి నాటు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డి ఈ మధుసూదన్, ఏ ఈ రాజ్ సుహాన్, ఏ ఈ హర్ష నాగ్, మస్తాన్, భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి (సత్యాలు), డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ), చిన్నారావు, తెల్లం రామకృష్ణ, నడికుడి మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు, మండల నాయకులు కెల్లా శేఖర్, తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్, పొడియం సుబ్బారావు, లంకా శివ, కొండపల్లి నరేంద్ర, పాయం వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాదర్ పాషా, గజ్జల ముత్యాలరావు, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి గారి ఇలాక రోడ్లన్నీ అస్తవిస్తాం
## బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీఅధ్యక్షుడుకెవి నరసింహ

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-12/08/2025 నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో బహుజన సమజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ పాల్గొన్నారుఈ కార్యక్రమన్ని ఉదేశించి కెవి నరసింహ మాట్లాడుతూ మక్తల్ అసెంబ్లీ పరిధిలో1.కర్ని అలుగు బాగు చెయ్యాలి 2.గువ్వల పల్లి వాగు బాగు చెయ్యాలి 3.ఉట్కూర్ మెయిన్ రోడ్ ఎత్తు పెంచాలి 4.సత్యరం వాగు ఎత్తు పెంచాలి 5.చిట్యాల వాగు పై వంతెన కట్టాలి 6.మంతన్ గోడ్ రోడ్ లో గువ్వల పల్లి దగ్గర వాగు ఎత్తు పంచి వాగు నిర్మాణం చేపట్టాలి 7.మెయిన్ రోడ్ రెడ్డే మ్ నుండి మండిపల్ వరకు బిటి రోడ్ వెయ్యాలి అలాగే అసెంబ్లీ పరిధిలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు వెయ్యాలి 8.రాయికోడ్ పాతర్ చెడు మధ్యలో స్టేజ్ వేయించాలి 9.నారాయణ పేట రోడ్ మక్తల్ ఎస్ బి ఐ బ్యాంకు దగ్గర మరమ్మత్తులు చేపట్టాలి 10.సమాన్ పల్లి మంతన్ గోడ మధ్యలో రోడ్ మరమ్మత్తులు చేయించాలి అని అన్నారు ఈ సమస్య లు వర్షాకాలం వచ్చిందంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం రాక పోకలకు ఎంతో ఇబ్బంది కారగా ఉంటుంది అని అలాగే నేటి వరకు అసెంబ్లీ పరిధిలో ఉన్న సమస్యలు తీర్చాలని లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ పరిధిలో ప్రజల సమక్షంలో ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని అయన హెచ్చరించారు ఈ కార్యక్రమలో పార్టీ ఇంచార్జి పాలెం వెంకటయ్య మీడియా మిత్రులు మైనార్టీ జిల్లా అధ్యక్షులుఅమిర్ మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ శివన్న వెంకటేష్ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నరు.




### బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన
## తోకల సాయికుమార్.

ప్రజా గొంతుక న్యూస్/ ల్చౌటుప్పల్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచందర్ రావును కలిసి చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలోని పలు సమస్యలను వివరించిన చౌటుప్పల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి తోకల సాయి కుమార్.బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హౌస్ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా పుష్ప గుచం ఇచ్చి కలవడం జరిగిందని సాయి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుద్ద సురేష్ కుమార్ మాజీ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం ఉపాధ్యక్షులు నల్ల శివప్రసాద్ , గుండెబోయిన వెను యాదవ్,బూత్ అధ్యక్షులు కనుగు శేఖర్ సత్తి రెడ్డి, దామోదర్ రెడ్డి,బొల్లమోని నరసింహ,మార్గం స్వామి, వివిధ పదాదికారులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులపై ఖండన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తో పాటుగా ఇండియా కూటమి నేతల అక్రమ అరెస్టును తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ కమ్యూనికేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా తీవ్రంగా ఖండించారు. ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారని ఆయన తెలిపారు. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్‌సభలో ప్రశ్నించినప్పటికీ అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు. ఇండియా కూటమి ఎంపీలతో కలిసి మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఈసీ కార్యాలయానికి వెళ్తుండగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వారిని అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీకి భారతదేశ ప్రజలు అండగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ అరెస్ట్‌లతో బీజేపీ పతనం మొదలయిందని ఆయన అన్నారు ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రశ్నించినప్పటికీ అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని విమర్శించారు.






## అంజన్న భక్తులకు అసౌకర్యాలు

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం కొండగట్టు -ముత్యంపేట శ్రీ ఆంజయస్వామి వారి దర్శనానికి ఎంతో దూరం నుంచి వస్తే ఆలయ చుట్టూ ఎటు చూసిన సమస్యలే అంటున్న భక్తులు,స్వామి దర్శనానికి వస్తే ఇక్కడ సరిగా సదుపాయాలు లేక అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, కోనేరు నీరు మురికిగా ఉండి అపరిశుభ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ ఒకటే ఓపెన్ చేసి ఉండటం తో లైన్ లో చాలా సేపు వేచి ఉండవలసిన పరిస్థితి అని ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుట్ట పై మరుగుదొడ్లు సరిగా లేక మహిళలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు.ఇకనైనా సమస్యల పై ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు స్పందించి సమస్యలపై దృష్టి సారించి ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.



### మూసి నీటి ప్రవాహం వల్ల రాకపోకలకు
## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి. జిల్లాకలెక్టర్ఇలాత్రిపాటి

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :12 మూసి నీటి ప్రవాహం వల్ల కేతేపల్లి మండలం భీమారం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మూసి డ్యామ్ ను సందర్శించారు.నీటిపారుదల శాఖ ,ఇంజనీరింగ్ అధికారులతో మూసి ప్రాజెక్టు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, అలాగే ప్రాజెక్టు వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గేట్లకు సంబంధించి, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు .ప్రస్తుతం ప్రాజెక్టు నుండి బయటికి పంపిస్తున్న నీటి వివరాలను అడగగా 13000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


# రాహుల్ గాంధీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్ ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ రాహుల్ గాంధీ అరెస్టు ఈసీ,బీజేపీల కుమ్మక్కుకు మరో సాక్ష్యం అని మండిపడ్డారు. ఇండియా కూటానికి చెందిన 300 మందికి పైగా ఎంపీలు చేపట్టిన నిరసనలు పోలీసులు అడ్డుకోవడం చాలా హీనమైన చర్య అని, మీ అరెస్టులు ప్రజాస్వామ్య విలువలు పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడు కి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని ఆ హక్కును అడ్డుకునే అధికారం ఎవరికి లేదన్నారు. ఎలక్షన్ కమిషన్ మోడీ అమిత్ షా కనుసన్నాల్లో నడుస్తుందనీ, ఇటీవల రాహుల్ గాంధీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎలక్షన్ పై అనేక అనుమానాలు ఉన్నాయని మీడియా సమావేశం పెట్టి విషయాలను చెప్పడం జరిగిందనీ, కర్ణాటక రాష్ట్రంలోని మహాదేవ్ అనే నియోజకవర్గంలో 40 మందితో 6 నెలలు రాహుల్ గాంధీ యొక్క టీం వర్క్ పని చేసిందనీ, అక్కడ ఎన్నీ దొంగ ఓట్లు ఉన్నాయని, అక్కడ ఎంతమంది ఓటర్లు ఉన్నారని తెలుసుకున్నారన్నారు. లక్ష దొంగ ఓట్లను గుర్తించారని, ఒకే ఇంటి నెంబరుతో దాదాపు పదివేల దొంగ ఓట్లను సృష్టించారని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న భారత ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు.ఒక్క మహదేవ్ అనే నియోజకవర్గంలో నకిలీ ఓట్లు సృష్టిస్తే, భారతదేశం మొత్తంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్ని దొంగ ఓట్లను బిజెపి పార్టీ సృష్టించిందో విషయం స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం భారతదేశానికి సేవ చేయడానికి ఉందని వారి కుటుంబంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని, అయిన కూడా వారి కుటుంబం ఏనాడు సేవ చేయడానికి వెనుకాడలేదని తెలిపారు.




# అగ్బర్ పాషాకు సఫల్ భారతీయ కళారత్న పురస్కారం



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా పర్కాల్ మండలం పోచారం గ్రామానికి చెందిన యక్షగానం కళాకారుడు,సకల కళల పరిరక్షణ జేఏసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు అగ్బర్ పాషాకు సఫల్ భారతీయ కళారత్న పురస్కారం లభించింది.ఈ పురస్కారాన్ని భారత్ విభూషణ్ అవార్డు గ్రహీత దామెర విజయ్‌కుమార్ చేతుల మీదుగా మంగళవారం పోచారం కమిటీ హాల్‌లో సఫల్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అగ్బర్ పాషా మాట్లాడుతూ,గతంలో తెలంగాణ ప్రజలను చైతన్య పరిచే అనేక కళారూపాలు ప్రదర్శించడమే కాకుండా,తెలంగాణ మలిదశ ఉద్యమంలో కళాకారుడిగా తన వంతు పాత్ర పోషించినట్లు తెలిపారు.చిన్నతనం నుండే సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న తాను, ప్రస్తుతం కూడా ప్రజల్లో చైతన్యం నింపే కార్యక్రమాలను కొనసాగిస్తున్నానని చెప్పారు.ఈ సేవలను గుర్తించి సఫల్ భారత్ ఫౌండేషన్ ఈ అవార్డును ప్రదానం చేసిందని ఆయన అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామెర విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పారుపల్లి శ్యాంసుందర్, శారద లకు అగ్బర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.



# ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ కోరితే అక్రమ అరెస్ట్ లు చేయడం తగదు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఎన్నికల ముందు ఇచ్చిన ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలనీ కోరితే అక్రమ అరెస్ట్ లు చేయడం తగదని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్ అన్నారు. చివ్వేంల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగ యువతకి గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారం లోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ యువత కి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరుతూ ఈరోజు నిరుద్యోగ యువత హైదరాబాద్ లో గాంధీ భవన్ ముట్టడి కి నిరుద్యోగ యువత పిలుపు నివ్వడం తోనిరుద్యోగ యువతని గాంధీ భవన్ రాకుండా అక్రమ అరెస్ట్ లు చేస్తూ, వందలాది మంది పోలీస్ లతో గాంధీ బావన్ కి పోలీస్ కాపలా పెట్టి నిరుద్యోగ యువత ని అడ్డుకోవడం సరి కాదని, అక్రమ అరెస్ట్ లు, నిర్భందాల తో నిరుద్యోగ యువత పోరాటం ఆపలేరనివెంటనే నిరుద్యోగ యువత కి ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము జిల్లా నాయకులు కార్తీక్,హరీష్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 18 గేట్లు ఓపెన్...

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:12నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 18 గేట్లు ఓపెన్.వరద నీటితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది దీంతో అధికారులు 18 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.జలాశయంలోకి ఇన్ ఫ్లో 1,86,624 కుశెక్కులుగా ఉండగా జౌట్ ఫ్లో కూడా అదే స్థాయిలో ఉంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 589. 60 అడుగులు ఉంది సాగర్ గేట్లు ఎత్తడంతో ఇతర ప్రాంతాల నుండి పర్యాటకుల తాకిడి పెరిగింది. డ్యాం వద్ద పండగ వాతావరణంలా ఉంది



# ధర్మపురి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యక్షునిగా మధు మహాదేవ్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 12 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ధర్మపురి స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణమండపంలో రాష్ట్ర నాయకులు జె.సురేందర్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సంపాదకులు సంగనభట్ల రామకృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాలచారి,ఆధ్వర్యంలో ఐ జే యు జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, సంపూర్ణ చారి మరియు కార్యవర్గ సభ్యుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మధుమహదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ (నమస్తే తెలంగాణ రూరల్), ఉపాధ్యక్షులుగా క్యాదాసు స్వామి (జనం సాక్షి), ముత్తినేని శ్రీనివాస్ (బి ఆర్ కె న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా) సహాయ కార్యదర్శిగా బాకీ రాజన్న (క్రైమ్ న్యూస్), అక్కినపల్లి బాబు కుమార్ ( నవతెలంగాణ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడిపల్లి వెంకన్న (పవర్), కోశాధికారిగా కర్నే సంతోష్ ( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధు మహదేవ్ మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనలు అనుసరించి జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం హరికృష్ణ ,అల్లేరాము, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పవిత్ర ,శంకర్ గౌడ్ , ధర్మపురి ప్రెస్ క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్ బొంగురాల రాజేష్, చిలువేరి సురేష్, ముప్పట్ల రాజేందర్, కస్తూరి ప్రవీణ్ , కొండా వినయ్ కుమార్ ,రాజారాం నరేష్ ,చీటి సతీష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై విద్యాసంస్థల బంద్ విజయవంతం.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:12::చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపురం గ్రామంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని, మండల జేఏసీ నాయకులు గడిపే రవి, ఏలూరి భాస్కర్ ఆధ్వర్యంలో విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రంగా, తాలుకాగా ఉండి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయి ఈ ప్రాంతాన్ని ఆశాస్త్రీయంగా మూడు ముక్కలు చేసి తీరని అన్యాయం చేశారని విమర్శించారు, 2025 డిసెంబర్ లోపు రెవిన్యూ డివిజన్ సాధించుకుంటే 2026వ సంవత్సరంలో నియోజకాల వారిగా డెలిమిటేషన్లో భాగంగా నియోజకవర్గాన్ని సాధించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేర్యాల ప్రాంతం పై దృష్టి సారించి రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం, మరియు గ్రామ ప్రజలందరి మేరకు విజయవంతం చెయ్యడం జరిగిందని తెలియజేశారు.



# నట్టల మందు కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఉర్సులోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాల నందు ఈ కార్యక్రమంలో పిల్లలకు నట్టల మందు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మరియు ఆశ వర్కర్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం

ప్రజాగొంతుక( హైదరాబాద్ /ఆగస్టు/ 12 క్రీడలు,క్రీడాకారులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ ప్రోత్సాహంతో బాడ్మింటన్ లో గోపీచంద్, టెన్నిస్ లో సానియా మీర్జా,బాక్సింగ్ లో నిఖత్ జరీనా, క్రికెట్ లో సిరాజ్,తన సొంత జిల్లా మహబూబాబాద్ కు చెందిన సాధుల మేఘన షూటింగ్ లో,ఆకుల శ్రీజ తదితరులు అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభాపాటాలు చాటి చెప్పారని,బాగా రాణిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు.క్రీడల నిర్వహణలో లోపాలు, అంతర్గత అధికార పోరు తగ్గించి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను జాతీయ క్రీడా పాలన బిల్లు %-% 2025, ఉత్ప్రేరకాల నిరోధక బిల్లు -2025లను యువజన,క్రీడల శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు.ఈ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,క్రీడలను రోజువారీ జీవితంలో భాగం చేయడం,స్టార్టప్‌లను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాలు, మహిళలు, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు దోహదపడే ఈ బిల్లులకు తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు.తమ నాయకులు కేసీఆర్ 400కోట్లు కేటాయించి 33 జిల్లా కేంద్రాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాలలో స్టేడియంలు నిర్మించడం జరిగిందన్నారు.

# పెద్దమ్మ తల్లి కుంకుమార్చన కార్యక్రమం అడ్డుపడటం హిందువులపై దాడి

బల్మూర్ మండలం మాజీ అధ్యక్షులు పెద్దయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బంజారా హిల్స్ పెద్దమ్మ తల్లి గుడి వద్ద హిందూ సంఘాల పిలుపు మేరకు నిర్వహించబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బల్మూరు నుండి బయలుదేరే ముందు బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి బల్మూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులను మండల మాజీ అధ్యక్షులు పెద్దయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల పెద్దమ్మ తల్లి గుడి వద్ద ప్రభుత్వ కూల్చివేతలను హిందూ సంఘాలు వ్యతిరేకించగా, ఇప్పుడు కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. “స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా తెలంగాణలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ లేకపోవడం విచారకరం. ఆలయాన్ని కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోకుండా, బిజెపి నాయకులను అరెస్టు చేయడం అన్యాయం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గుడులపై దాడులు పెరిగాయి” అని పెద్దయ్య యాదవ్ ఆరోపించారు. పెద్దమ్మ తల్లి ఆలయాన్ని తిరిగి నిర్మించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్ఠించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంలో మాజీ అధ్యక్షులు జబ్బు పెద్దయ్య యాదవ్, కోశాధికారి రామాచారి, మల్లేష్, లోకేష్, రమేష్, మోహన్ రావు లను పోలీసులు అరెస్టు చేశారు.




# డే జాయ్ వారి ప్రొడక్ట్స్ అద్భుతం

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:12 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం డే జాయ్ వారి ప్రొడక్ట్స్ చాలా అద్భుతం అని ప్రొడక్ట్స్ లో మనం వాడే టూత్ బ్రష్ ల నుండి మరియు సబ్బులు,వంట నూనె,నొప్పులకు, హెయిర్ షాంపూలు,వరిపైరులకు,మరియు ప్రతి ఒక్క ప్రొడక్ట్స్ మరియు,ఆడవాళ్ళకి సంబంధించిన ప్రతి ఒక ఐటమ్ చాలా అద్భుతంగా ఉన్నాయి?హెల్త్ కేర్, బ్యూటీ కేర్, హోమ్ కేర్, పర్సనల్ కేర్, అగ్రికల్చర్, ప్రొడక్ట్స్ కోసం హాలియాలో షాపు, సాయి ప్రతాప్ నగర్, నియర్ లక్ష్య స్కూల్ సంప్రదించగలరు ప్రొప్రైటర్.భూనగిరి సరోజ, సెల్:93987 55898

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 13 ఆగస్టు 2025

# వర్షం దాటికి నీట మునిగిన పెద్దపులి నాగారం గ్రామం ప్రైమరీ స్కూల్.





ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో ప్రైమరీ స్కూల్లో.. ఆదివారం అర్ధరాత్రి 10 గంటల నుండి పడుతున్న వర్షం దాటికి.. సోమవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున ఫేమరు స్కూల్లో నీటి వరద రావడంతో.. అక్కడ కరెంట్ తీగలు ఊడి పడడంతో వెంటనే అప్రమత్తమైన స్కూల్ యజమాన్యం తాత్కాలికంగా కరెంటు వైర్లను తీసి పైన కట్టేసి పెట్టడం జరిగింది.. స్కూల్లో విద్యార్థులు కూర్చొని ఉంటే ఏదైనా ప్రమాదం రావచ్చు అనే ఉద్దేశంతో సోమవారం స్కూల్ నుండి ఇంటికి పంపించడం అలాగే మంగళవారం రోజు కూడా అదే వరద కొనసాగడంతో.. ఏమి చేయలేని పరిస్థితుల్లో.. చేతులెత్తేసిన పాఠశాల యజమాన్యం.. దీనిపై ఉన్నత అధికారులకు సమాచారం అందజేసిన పట్టించుకోని అధికారులు.. స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ.. పిల్లలకు ఏదైనా ప్రమాదం జరగవచ్చని వెంటనే అప్రమత్తమై పంపించడం జరిగింది అని తెలియజేస్తూ అలాగే వాటర్ లో నుంచే బాత్రూమ్స్ కి వెళ్ళాలి వాళ్ళు క్లాస్ రూంలో కూర్చుంటే కూడా మొత్తం తడిచిపోయే అవకాశం ఉంది వెంటనే దీనికి తగిన పరిష్కారం చేయాలని కోరారు.. విద్యార్థుల తల్లిదండ్రుల సైతం... ఈ యొక్క స్కూల్ నీ వెంటనే ఉన్నత అధికారులు స్పందించి దీనిపై తగిన చర్యలు చేపట్టాలని అధికారులను వేడుకోవడం జరిగింది స్కూల్ మొత్తం ఒక చెరువును తలపిస్తున్న దృశ్యం మనం రెండు రోజుల నుంచి చూడడం జరుగుతుంది కాబట్టి వెంటనే ఇప్పటికైనా అధికారులు చోద్యం చూడకుండా వెంటనే స్పందించవలసిందిగా గ్రామస్తులందరూ విన్నవించుకుంటున్నారు

# కోలన్ గూడ రేషన్ షాప్ డీలర్ రాత్రి వాహన ఢీకొనడంతో మృతి





ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 12:రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం కోలన్ గూడ గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ మారేశ్ కన్నా సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలపాలయ్యాడు.ఆసుపత్రికి తీసుకెళు ౖండగా మారేశ్ కన్నా చనిపోయాడు.అతనికి నలుగురు కుమారులు విజయ్ కుమార్,వినోద్ కుమార్,విక్రమ్ కుమార్,చిట్టిబాబు ఉన్నారు.వారు మాట్లాడుతూ ఇప్పుడే ఇందిరమ్మ ఇల్లు వచ్చి కొత్త ఇల్లు కట్టుకున్న తర్వాతే మా పెళ్లిళ్లు జరుపుతామని నాన్న చెప్పాడు.ఈ ఈ సమయంలో ఇలా జరిగిందని చాలా బాధతో ఉన్నాం. పూర్తి వివరాలు తెలియాల్సిందని పోలీసులు చెప్పారు.



# రోడ్డుపై నాటు వేసి నిరసన

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సంవత్సరాల తరబడి గుంతల మయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. మంగళవారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి కొడవటూరు కమాన్ వరకు గుంతలమయమైన రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్డు పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఈ రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్ద పెద్ద భారీ వాహనాలు ఈ రోడ్డుపై నడుస్తాయని అట్టి వాహనాలు అనేక సందర్భాలలో బోల్తాపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నిన్నటి రోజున వడ్ల లోడుతో వెళుతున్న భారీ వాహనం నడిరోడ్డుపై బోల్తా పడిందన్నారు. అలాగే అనేకమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడి గాయాలపాలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున వర్షం ద్వారా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి గుంతల లోతు తెలియక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులను కాపాడాలని వారు కోరారు లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు రామగళ్ళ అశోక్ సమ్మయ్య మురళి శోభ సుధాకర్ మైబెల్లి భాస్కర్ కిష్టయ్య చారి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు శంషాబాద్‌లో నిరసన



శంషాబాద్, ఆగస్టు 12(ప్రజా గొంతుక)రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా శంషాబాద్‌లో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తరువాత మోదీ దిష్టిబొమ్మతో హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై బైఠాయించి కేంద్ర వ్యతిరేక నినాదాలు చేస్తూ, చివరగా మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా జెల్లపల్లి నరేందర్ మాట్లాడుతూ మోదీ ఎందుకు భయపడుతున్నాడు? రాహుల్ గాంధీ మహాకూటమి ఆధారాలతో ఎన్నికల కమిషన్‌ను కలవగా అక్రమంగా అరెస్టు చేశారు. ఒక్క వ్యక్తికి ఒక్క ఓటు కోసం పోరాటం సాగుతుంది. అమెరికా లాంటి దేశాల్లో కూడా బ్యాలెట్ పేపర్ వాడుతున్నారు. అక్రమాల వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చింది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుంది, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు" అని ధీమా వ్యక్తం చేశారు. అరెస్టు తప్పని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో జెల్లపల్లి నరేందర్‌తో పాటు సంజయ్ యాదవ్, గడ్డం విజయ యాదవ్, శంషుద్దీన్, శ్రీకాంత్ యాదవ్, తాజ్ బాబా, గణేష్ నాయక్, బంగారం కుమార్, అంజయ్య యాదవ్, ప్రవీణ్ మీట్టు, బతుకు నరసింహ, శ్రీధర్ యాదవ్, రవి నాయక్, అక్రమ్ భాయ్, జయమ్మ, లింగం గౌడ్, రఘు, శ్రీనివాస్ యాదవ్, గన్నీ బాయ్, చందు యాదవ్, నిరటి నరసింహ, జగన్నాథం, కృష్ణ ముదిరాజ్, గౌస్ భాయ్, శ్రీధర్ పాషా భాయ్, వర్ధన్, జగదీష్, మనీ, అభిషేక్, రాకేష్, పాపారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ గా బాధ్యతలు



గొల్లపల్లి మండలం ఆగస్టు 12 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల నూతన తహసీల్దార్ గా మహమ్మద్ అబ్దుల్ మజీద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.జగిత్యాల జిల్లాలో పలువురు తహసిల్దార్లను కలెక్టర్ బదిలీ చేయగా బుగ్గారం తహసిల్దార్ గొల్లపల్లి కి బదిలీ పై వచ్చారు.అంతకు ముందు ఉన్న వరందన్ నుంచి ఈ రోజు తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.నూతన తహశీల్దార్ కి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువయ్యేల చేస్తానన్నారు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు.మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాననీ తెలిపారు.



# రాహుల్ గాంధీ అరెస్టు అక్రమం

-వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన వరంగల్ తూర్పు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కలకోట్ల యాకూబ్...ఓట్ల చోరీ గురించి ప్రశ్నిస్తే కేసులా...ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా...రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును కాలరస్తున్న బీజేపీ...ఎన్నికల కమీషన్ని గుప్పెట్లో పెట్టుకొని అడ్డదారిలో గద్దెనెక్కుతున్న బీజేపీ పార్టీ...బీహార్,మధ్యప్రదేశ్,మహారాష్ట్ర,రాజస్థాన్ రాష్ట్రాల్లో ఓట్ల చోరీ...దొడ్డిదారిన గద్దెనెక్కిన బీజేపీ పార్టీకి బొంద పెడదాం...ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు...మన దేశ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ పార్టీకి బుద్ధి చెపుదాం..ప్రతి ఒక్కరు మన ఓటు కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ కి అండగా నిలబడుదాం...మనందరి మద్దతు రాహుల్ కి ఇవ్వాలని ప్రతి ఒక్కరిని కోరుతున్న.

# ప్రజలందరు అప్రమత్తం వుండాలి:వరంగల్ సీపీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వారు హెచ్చరించారు.కావున వరంగల్ కమిషనర్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో




నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని అలాగే శిథిలావస్థలో వున్న భవనాలు,ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు.భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి,వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని,వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సివుంటుందని,అలాగేభారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని,ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని,విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం,తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు.

# 13,14 తేదీలలో సెలవు ప్రకటించిన విద్యాశాఖ



ప్రజా గొంతుక డెస్క్ భారీ నుండి అతిభారీ వర్షసూచన నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ స్కూల్స్ కి సెలవు ప్రకటించింది. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 13,14వ తేదీన సెలవు ప్రకటించింది. జి హెచ్ ఎం సి పరిధిలో 13, 14వ తేదీలలో పాఠశాలలకు ఈ రెండురోజులు కూడా ఒక్కపూట సెలవు ప్రకటించింది. జి హెచ్ ఎం సి పరిధిలోని అన్ని పాఠశాలలు ఉదయంపూట మాత్రమే తరగతులు నిర్వహించనున్నాయి.